
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





# 'తూర్పు'న వైసీపీకి షాక్

## అనుచరులతో టీడీపీలో చేరిన రాజీవ్‌కృష్ణ

కొవ్వూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు అల్లుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త, గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారుడిగా పనిచేసిన ఎస్.రాజీవ్‌కృష్ణ గురువారం మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. రెండు రోజుల కిందట ఆయన వైసీపీకి రాజీనామా చేశారు. 2014 ఎన్నికల్లో నిడదవోలు నియోజకవర్గంలో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. రాజీవ్‌కృష్ణతో పాటు కొవ్వూరు, నిడదవోలు, చాగల్లు జడ్పీటీసీలు బొంతా వెంకటలక్ష్మి, కొయ్యా సూర్యారావు, గారపాటి విజయదుర్గా శ్రీనివాస్, ధర్మవరం ఎంపీటీసీ జొన్నకూటి రోహిణి కోమలి, దొమ్మేరు సొసైటీ మాజీ అధ్యక్షుడు గారపాటి వెంకటకృష్ణ, కాపవరం సొసైటీ మాజీ అధ్యక్షుడు ముళ్ళపూడి కాశీ విశ్వనాథ్, తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిబాబు, తాళ్ళపూడి సర్పంచ్ నక్కా చిట్టిబాబు, దాపర్తి శివప్రసాద్, మార్ని తారకరాము, వల్లూరి సత్యప్రసాద్, నీలం వీరభద్రరావు,ఉప్పులూరి రాజేంద్రకుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఇమ్మణి వీరశంకరం, బండి అశోక్, నల్లా రామకిషోర్, నామా సురేంద్ర, దొప్పలపూడి వేణుకుమార్, ఎన్.దిలీప్ కుమార్, బొల్లిన సతీష్ తదితర వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.వీరందరికి మంత్రి లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైజాగ్ ఎంపీ ఎం.భరత్, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, సీనియర్ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, కొత్తపల్లి ఆశిష్‌లాల్ పాల్గొన్నారు.



మంత్రి లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిన రాజీవ్‌కృష్ణ, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఇతర నాయకులు

## ప్రభుత్వ బడిలో చదివితే వెనుకబడతారన్నది అపోహే!

### నేనూ అక్కడే చదివా...బాలల దినోత్సవంలో జిల్లా జడ్జి సునీత




చిన్నతనం నుంచే ఒక లక్ష్యం ఉండాలి.. ఆ లక్ష్యంతో పట్టుదలగా కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది.. ఎక్కడ చదువుతున్నామన్నది ముఖ్యం కాదు.. ఎలా చదువుతున్నామన్నదే ముఖ్యం.. ప్రభుత్వ బడుల్లో చదివితే వెనుకడతారన్నది ఒక అపోహ మాత్రమే.. ఎంతో మంది ప్రభుత్వ బడుల్లో చదువుకునే ఎదిగారు.. నేనూ అంతే ప్రభుత్వ బడిలోనే చదువుకున్నా ఈ రోజు మీముందు ఈ స్థాయిలో ఉన్నా.. కష్టపడి కాదు.. ఇష్టపడి చదవండి.. అంటూ బాలల దినోత్సవంలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్జి గంధం సునీత చిన్నారులకు పిలుపునిచ్చారు.. సెల్ ఫోన్లతో కాలక్షేపం ఎందుకు దండగ. పుస్తకాలతో కాలక్షేపం చేద్దాం జీవితం పండగ అంటూ పలువురు నినాదాలు చేశారు. ఆమె వెంట కలెక్టర్ ఇతర అధికారులు ఉన్నారు.. - వివరాలు 7లో



వైద్య పరీక్షలు చేస్తున్న డీఎంహెచ్‌వో

## ఇంటింటా వైద్య పరీక్షలకు 512 బృందాలు

### డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

దివాన్‌చెరువు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) :ఎన్‌సీడీ 3.0 కార్యక్రమంలో భాగంగా ప్రజలకు షుగర్, బీపీ,కేన్సర్లకు సంబంధించి పరీక్షలు నిర్వహణకై జిల్లాలో 512 బృందాలను ఏర్పాటు చేసినట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. రాజానగరం మండలం కొండగుంటూరులో గురువారం ఎన్‌సీడీ 3.0 కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో 393 బృందాలు గ్రామీణ ప్రాంతాల్లో, 119 బృందాలు పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తాయన్నారు.9 నెలల పాటు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. రోజుకు ఐదు గృహాలను బృందాలు సందర్శిస్తాయన్నారు. తమపరిధిలోని ప్రతీ గృహాన్ని సందర్శించి 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికి అన్నిరకాల వ్యాధులపై అవగాహన కల్పిస్తారన్నారు. అలాగే కేన్సర్ స్క్రీనింగ్ చేస్తూ షుగర్, బీపీలను పరీక్షిస్తారన్నారు. కార్యక్రమంలో రాజానగరం పిహెచ్‌సి వైద్యాధికారి రాంబాస్కర్, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోనిక, డాక్టర్ షమ్మీ, డాక్టర్ హరి, ఎంపీహెచ్‌ఈవో బి.రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కినాడ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

రాజానగరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడిన రాజానగరం మండలం ముక్కినాడ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కవల సాయి గిరిధర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. 'మస్తర్ల మాయాజాలం' శీర్షికన ఈ నెల 3న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాల మేరకు డ్వామా పీడీ నాగమహేశ్వరరావు ఉత్తర్వుల మేరకు ఏపీడీ రాంప్రసాద్ ముక్కినాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 5,6 తేదీల్లో విచారణ చేపట్టారు. దీనిలో అధికారులను సైతం నివ్వరపరిచేలా అనేక అవినీతి అక్రమాలు వెలుగుచేశాయి. గ్రామంలో లేని వారు, అసలు ఉపాధి పనులకు రాని వారికి మస్తర్లు నమోదు చేసి గత నాలుగైదేళ్లుగా ఉపాధి నిధులు స్వాహా చేసినట్టుగా నిర్ధారణ కావడంతో నివేదికను పీడీ నాగమహేశ్వరరావుకు అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ కవల సాయి గిరిధర్‌ను సెస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో బాధ్యతగా ఉండాలి

### జేసీ చిన్న రాముడు

రాజమహేంద్రవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నోడల్ అధికారులు నిబద్ధత, బాధ్యతతో వ్యవహరించాలని జేసీ చిన్న రాముడు ఆదేశించారు. నోడల్ అధికారులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో అములు చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 21 ఎంసీసీ బృందాలను నియమించామన్నారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుంచి శిక్షణ తదితర సామగ్రిని సేకరించి మాస్టర్ ట్రైనీలతో ఎన్నికల అధికారులకు శిక్షణ అందించాల్సి ఉంటుందన్నారు. వ్యయ పర్యవేక్షణ విషయంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు.సమావేశంలో ఆర్డీవో రాణి సుస్మిత, ఎస్‌డీసీ ఎం.మాధురి, డీఏవో పద్మజారాణి పాల్గొన్నారు.

## కార్పొరేషన్ల సభ్యుల వీరే

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి) :రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ సభ్యులను గురువారం రాత్రి ప్రకటించింది. తూర్పుకాపు కార్పొరేషన్‌కు సంబంధించి రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మజ్జి పద్మావతిని, రాజమహేంద్రవరం నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకుడు రొంగల్ గోపి శ్రీనివాస్‌లను నియమించారు. మాదిగ కార్పొరేషన్‌కు కొవ్వూరు నియోజకవర్గం నుంచి వేమగిరి వెంకట్రావును నియమించారు. క్షత్రియ కార్పొరేషన్ కు నిడదవోలు నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకుడు చేకూరి వెంకట రామరాజు , రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకుడు మంతెన సత్యనారాయణ రాజులను నియమించారు. ప్రతి కార్పొరేషన్‌కు 15 మందిని సభ్యులుగా నియమించారు.

# కొనుగోళ్లకు ఓకే... కోతల్లేవ్!



(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఖరీఫ్ కోతల్లో జాప్యం కారణంగా ధాన్యం కొనుగోళ్ల మందకొడిగా సాగుతున్నాయి. గతేడాది కంటే కనీసం వారం రోజులు వెనకబడినట్టు అధికారులు చెబుతున్నారు.డిసెంబర్ 15వ తేదీ వరకూ కోతలు జరిగే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ధాన్యం దిగుబడి తగ్గి ఎకరానికి 33 నుంచి 38 బస్తాల వరకూ దిగుబడి వస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.ఈ సారి ధాన్యం కొనుగోళ్లకు కూటమి ప్రభుత్వం పడగ్బందీ ఏర్పాట్లు చేసింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ సారి రైతులకు డబ్బు వెంటనే ఖాతాల్లో జమ చేస్తున్నా రు.

### 72,248 హెక్టార్లలో సాగు..

జిల్లావ్యాప్తంగా 72,248 హెక్టార్లలో వరి సాగు చేశారు. దాని దిగుబడి లక్ష్యం 5లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించారు. అందులో సుమారు 2.3 లక్షల టన్నుల వరకూ పౌర సరఫరాల సంస్థ కొనుగోలు చేస్తుంది. అయితే ఇప్పటి వరకూ కేవలం 15,384 హెక్టార్లలో మాత్రమే మాసూళ్లు జరిగింది.1,01,942 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. అందులో కస్టమ్స్ మిల్లింగ్‌కు పౌర సరఫరాల శాఖ రైతు సేవా కేంద్రాల ద్వారా 46,809.28 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసింది.వాటి విలువ రూ.107 కోట్లు.ఇప్పటికే రైతు ఖాతాల్లో రూ.63.09 కోట్లు జమ చేశారు.

## మందకొడిగా వరి మాసూళ్లు

ఇప్పటి వరకూ 56,369.936 మెట్రిక్ టన్నులకు సంబంధించి మొత్తం 8785 కూపన్లు జారీ చేశారు. జిల్లాలో 18 మండలాలు ఉండగా 16 మండలాల్లో ధాన్యం కొనుగోలు మొదలైంది. 221 రైతు సేవా కేంద్రాలు ఉండగా 151 కేంద్రాలలో కొనుగోళ్ల సాగుతున్నాయి.ఇప్పటి వరకూ మొత్తం 5922 మంది రైతుల నుంచి 46,809.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. దాని విలువ రూ.107.67 కోట్లు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు (పీపీసీ) స్థాయిలో రూ. 2.11 కోట్లు చెల్లించడానికి రూ. 2.85 కోట్లు ఉండగా, రూ.77 లక్షల చెల్లింపులను వివిధ కారణాల వల్ల తిరస్కరించారు.

### అన్నదాతకు ఇబ్బంది లేకుండా..

కూటమి ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లకు పగడ్బందీ ఏర్పాట్లు చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో ధాన్యం కొనేవారు లేక, కొనుగోలు చేసిన ధాన్యానికి ఎప్పుడు డబ్బు పడుతుందో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వంలో మాత్రం ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ మేరకు 221 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్కడకు శాంపిల్ తీసుకుని వెళితే, ధాన్యానికి సరిపడా సంచులు ఇస్తారు. అవి తీసుకుని ధాన్యం బస్తాల్లోకి ఎక్కించుకుంటే, వాహనాలు నేరుగా వచ్చి ధాన్యాన్ని రైతుకు నచ్చిన మిల్లుకు తీసుకుని వెళతాయి. రవాణా చార్జీలు కూడా రైతు బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం వేస్తుంది. ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నారు. ధాన్యం రవాణాకు 1900 వాహనాలకు జీపీఎస్ పెట్టి అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం 1400 వాహనాలు ధాన్యం రవాణా చేస్తున్నాయి. సుమారు 46 లక్షల సంచులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు.

- కోతల్లో తీవ్ర జాప్యం
- సగం కూడా పూర్తికాని వైనం
- కొనుగోలు కేంద్రాల ఎదురుచూపులు
- రెండు మండలాల్లో బోణీ లేదు
- 72,248 హెక్టార్లలో సాగు
- 15,348 హెక్టార్లలో మాసూళ్లు
- 46,809.28 టన్నులే సేకరణ
- ధాన్యం విలువ రూ.107 కోట్లు
- జమ చేసింది రూ.63.09 కోట్లు

### కోతలు.. కొనుగోళ్ల ఇలా..

| గ్రామం | కోతలు(హెక్టార్లు) | కొనుగోళ్లు(టన్నులు) |
|---|---|---|
| నిడదవోలు | 1725 | 10,289.28 |
| కొవ్వూరు | 1917 | 7,375.56 |
| చాగల్లు | 918 | 6,755.28 |
| తాళ్ళపూడి | 520 | 3,514.52 |
| రాజానగరం | 1359 | 3,461.16 |
| దేవరపల్లి | 410 | 3,443.76 |
| నల్లజర్ల | 30 | 2,690.80 |
| ఉండ్రాజవరం | 330 | 2,469.36 |
| కడియం | 390 | 2,248.44 |
| అనపర్తి | 2200 | 1,703.90 |
| పెరవలి | 360 | 1,098.76 |
| బిక్కవోలు | 2805 | 781.84 |
| గోపాలపురం | 191 | 429.76 |
| రాజమండ్రిరూరల్ | 384 | 376 |
| గోకవరం | 30 | 132.8 |
| రంగంపేట | 380 | 38.28 |
| కోరుకొండ | 550 | 0 |
| సీతానగరం | 250 | 0 |

### పచ్చిధాన్యానికి ధర తక్కువ

ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం క్వింటా కామన్ రకం ధాన్యం ధర రూ. 2300 కాగా 75 కేజీల బస్తా రూ.1725 వరకూ కొనుగోలు చేయా లి. ఆరిన ధాన్యానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రా ల్లో బాగానే వస్తుంది. పచ్చిగా ఉంటే 75 కేజీల బస్తా ధాన్యాన్ని రూ.1400 నుంచి రూ.1650 వరకూ మాత్రమే కొనుగోలు చేస్తున్నట్టు చెబుతు న్నారు.దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.



కొవ్వూరు తహశీల్దార్‌కి సమ్మె నోటీస్ అందజేస్తున్న 108 సిబ్బంది

## 25 నుంచి 108 సిబ్బంది సమ్మె

కొవ్వూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 25 నుంచి అత్యవసర సేవలు నిలిపివేస్తామని 108 సిబ్బంది ప్రభుత్వానికి ముందస్తు సమ్మె నోటీసులు అందజేశారు. 108 అంబులెన్స్‌లను ప్రభుత్వమే నిర్వహించాలి.. జీవో ఎం.ఎస్ నెంబరు 49ని పునరుద్ధరించాలి, ప్రతి నెల 5వ తేదీలోగా జీతాలు అందించాలి, 108లో రోజుకు 12 గంటల చొప్పున రెండు షిఫ్టులలో పనిచేయిస్తూ ఒత్తిడికి గురిచేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో మాదిరిగా రోజుకు 3 షిఫ్టులు 8 గంటల చొప్పున పని విధానాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్లు చేశారు.ఈ మేరకు కొవ్వూరు మండల కమిటీ సభ్యులు గురువారం కొవ్వూరు తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, ఎంపీడీవో కె.సుశీలకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి గోపాలకృష్ణ, చాపల పోసిబాబు, తిగిరిపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి 3
హత్యకేసులో దంపతులకు జీవిత ఖైదు 7

# రుడా అక్రమాలపై.. కొరడా తీస్తారా!




## గత పాలనంతా అవినీతిమయం

- ఇష్టానుసారంగా అనుమతులు
- నిబంధనలు మీరి కట్టడాలు
- విచ్చలవిడిగా లేఅవుట్లు
- మారని అధికారుల తీరు
- కూటమి రాకతో బెంబేలు
- కొత్త చైర్మన్ బీవీఆర్‌కు సవాళ్లు

రాజమహేంద్రవరం సిటీ,నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కట్టేసుకో తర్వాత చూద్దాం..లేఅవుట్ వేస్తా వేసేసుకో..మనల్ని అడిగేవాడెవడు..గత ఐదేళ్లలో రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా)లో ఇదీ పరిస్థితి. రుడా పాలన గత ఐదేళ్లలో అనేక అవినీతి అక్రమాలతో సాగిందనే విమర్శలు అనేకం అప్పటి ప్రతిపక్షం ప్రస్తుత అధికార పక్షం నుంచి వ్యక్తమయ్యాయి. రుడా పరిధిలో ఉమ్మడి తూర్పుగోదావరి మొదలుకొని విభజిత జిల్లా వరకు కోట్లాది రూపాయల వెచ్చించి పనులు చేశారు.ఆయా పనుల్లో అవినీతి అక్రమాలు జరిగినట్టు గతంలో గొంతుచించుకున్నా వాస్తవాలు బయటకురాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక రుడా వైస్ చైర్మన్‌గా ఉన్న అధికారినీ బదిలీ చేశారు.కానీ పాతనీరంతా కార్యాలయంలోనే ఉంది.ఆ ప్రక్షాళన కాలేదు. దీంతో పాత వాసనలు పోలేదు. ఇప్పటికీ పనితీరు అప్పటిలాగే ఉందనేది పలువురి మాట.

### జిల్లాలో అక్రమ కట్టడాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మొదలు కొని నూతన జిల్లా నిడదవోలు వరకు రుడా పరిధిలో అనేక అక్రమ కట్టడాలు, అనధికార లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా గత పాలకులు ఉండడంతో పరిస్థితి దారుణంగా మారిపోయింది. జిల్లాలో రాజానగరం పరిధిలో కోరుకొండ, గాడాల, బూరుగుపూడి, పాలచర్ల, రాజానగరం, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాల పరిధిలో కొంతమూరు, కోలమూరు, కాతేరు, వెంకటనగరం,హుక్కుంపేట,బొమ్మూరు-శేశవరం రోడ్డు తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున అనధికార లేఅవుట్లు పుట్టుకొచ్చాయి. కొన్ని కొర్రీలు,అప్రూవల్‌కు సాధ్యం కాని అడ్డంకులు ఉన్నవాటికి సైతం కళ్ళు మూసుకుని అప్రూవల్ చేసేశారు.దీని వెనుక కోట్లాది రూపాయలు చేతులు మారాయనే ఆరోపణలున్నాయి.అప్పటి అధికారులు, పాలకులు కుమ్మకై పంచుకున్నారనే ప్రసారం పెద్దఎత్తున సాగింది.ఈ లెక్కలు ఎలా తేలుస్తారో చూడాలి.

### రుడా సీటుకు ఎదురుచూపులు..

కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక అందరి దృష్టి రుడాపైనే పడింది. కొంత మంది అధికారులు రుడాకు వెళ్లడానికి పెద్దఎత్తున పైరవీలు కూడా చేశారు. కానీ ఫలించక వెనుదిరిగారు. కట్టడాలు,లేఅవుట్లు విషయంలో రుడా అప్రూవల్ కీలకం కావడం వల్ల ప్రస్తుతం రుడా సీట్‌కు చాలా ప్రాధాన్యత ఉంది. ఇదిలా ఉండగా ఇప్పటికీ పైరవీలు సాగుతూనే ఉన్నాయి.

### నూతన చైర్మన్ బీవీఆర్‌కు సవాళ్లు

అవినీతి అక్రమాలతో నిండి ఉన్న రుడాను గాడిన పెట్టడంలో నూతన చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి కొన్ని సవాళ్ళను ఎదుర్కోవాల్సి ఉంది. అక్రమ కట్టడాలు, అప్రూవల్స్ మాటున జరిగిన అక్రమాలు, అనుమతులకు మించి జరిగిన నిర్మాణాల అంశాలు ఉన్నాయివాటి విషయమై ఎలా స్పందిస్తారో, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నవారిపై ఆయన వైఖరి ఎలావుంటుందనే దానిపై ఉత్కంఠం ఉంది. రుడాకు సంబంధించి కొంత డేటాపై చైర్మన్ అవగాహన తెచ్చుకుని రుడాలో గతంలో జరిగిన పనులకు చేసిన ఖర్చులపై ఆరా తీస్తే బండారం బయట పడుతుంది. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక రుడా నుంచి చేపట్టిన అభివృద్ధి పనులపై, ఇప్పటికే అక్రమంగా నిర్మాణాలు చేసిన వారిపైన చర్యలు ఎలా ఉంటాయో వేచిచూడాలి.



### చంద్రబాబును కలిసిన బీవీఆర్

రాజమహేంద్రవరం అర్బన్ డవలప్‌మెంట్ ఆథారీ (రుడా) చైర్మన్‌గా నియమితులైన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి , రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్యమంత్రిచంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అమవరాతి అసెంబ్లీకి వెళ్లిన బీవీఆర్ చౌదరి సీఎం చంద్రబాబుకు మొక్కను అందించి ధన్యవాదాలు తెలిపారు.



పెండ్యాల ఇసుక ర్యాంపు వద్ద కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

## ఇసుక రవాణాలో నిబంధనలు మీరవద్దు

### కలెక్టర్ ప్రశాంతి

నిడదవోలు/రాజమహేంద్రవరంసిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. నిడదవోలు మండలం పెండ్యాల, పందలపర్రు ఇసుక ర్యాంపులను గురువారం సాయంత్రం అకస్మికంగా సందర్శించారు. ఇసుక ర్యాంపులో ఇసుక త్రవ్వకాలు స్టాక్ యార్డ్‌లో ఇసుక నిల్వలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణనాయక్ గురువారం గాయత్రి ఇసుక ర్యాంప్‌ను తనిఖీ చేశారు. ఇసుక బుకింగ్, ఆఫ్‌లైన్ కౌంటర్‌ను పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న ఆర్‌కే సిబ్బందితో మాట్లాడారు.ఇసుక స్టాక్ తక్కువ పెట్టడంపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు వినియోగదారుడి ఇంటికి చేరవసూలు చేస్తున్న ధరలకు చాలా వ్యత్యాసాలు ఉంటున్నాయని ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారని ఆర్డీవో అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తనిఖీలు చేస్తున్నా గాయత్రి, కోటిలింగాల ఇసుక రీచ్‌లలో ఎటువంటి మార్పులేదు. ఇసుకను బ్లా క్‌లో విక్రయాలు చేస్తున్నారు. కలెక్టర్ వెంట కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, తహశీల్దార్ నాగరాజు నాయక్, రెవెన్యూ అధికారులు సిబ్బంది ఉన్నారు.



## ఆర్డీవో పెద్ద మనసు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణనాయక్ పెద్ద మనసు చాటుకున్నారు. ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వస్తున్న వారు బొకేలు తీసుకురావడం గమనించిన ఆయన తనను కలవడానికి వచ్చే వారు బొకేలు తీసుకుని రావొద్దని నోట్ బుక్స్ తీసుకుని రావాలని పిలుపుఇచ్చారు. దీంతో ఆయన్ను కలవడానికి వచ్చిన వారు కొన్ని నోట్ బుక్స్‌ను తీసుకొస్తున్నారు. ఇలా వచ్చిన బుక్స్‌కు తాను మరికొన్ని నోటు బుక్స్ కొనుగోలు చేసి ఆర్డీవో కృష్ణనాయక్ గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం గౌతమి జీవకారుణ్య సంఘం హాస్టల్ విద్యార్థులకు అందించారు.



మన రాష్ట్రంలో దర్శనీయ ప్రాంతాలుగా ఉన్న పంచారామ క్షేత్రాల గురించి శ్రీనాథుడు రచించిన భీమేశ్వర పురాణంలో ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. క్షీరసాగర మధనం సమయంలో వెలువడిన అమృతాన్ని మహావిష్ణువు మోహిని రూపం ధరించి సురాసురులకు పంచుతుండగా తమకు అన్యాయం జరిగిందంటూ రాక్షసులు అసంతృప్తి చెందారు. వారు శివుడి కోసం తీవ్ర తపస్సు చేస్తారు. తారకాసురుడు అనే రాక్షసుడు మహా తపస్సు చేసి తనకు స్త్రీ గర్భం నుంచి పుట్టిన ఎవరి వల్లా మరణం రాకూడదని పరమశివుని వరం పొందుతాడు. శివుడు తన ఆత్మలింగాన్ని ప్రసాదించి వరం అనుగ్రహిస్తాడు. తారకాసురుడు ఆ వర గర్వంతో దేవతలను హింసించడంతో వారంతా మహాదేవుని వేడుకుంటారు. స్త్రీగర్భం నుంచి పుట్టని వారు ఎవరా ఆలోచించగా కుమారస్వామిని గుర్తించి పరమశివుని ఆదేశానుసారం దేవతల సైన్యానికి అధిపతిగా నియమిస్తారు. కుమారస్వామి తారకాసురుడితో భీకరయుద్ధం చేసి తన పాశుపతంతో వధిస్తాడు. తారకాసురుని మెడలో ఆత్మలింగం ఐదు ఖండాలుగా అవుతుంది. ఈ ఐదు ఖండములు ఐదు క్షేత్రాలలో ప్రతిష్ఠించబడ్డాయి. అందులో ఒకటి అమరావతిలో ఇంద్రుడు ప్రతిష్ఠించగా, రెండో శకలం చంద్రునితో భీమవరంలో, మూడో శకలం శ్రీరామచంద్రుడు పాలకొల్లులో, నాల్గో శకలం కుమారస్వామి సామర్లకోటలో ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఐదో శకలం ద్రాక్షారామంలో ప్రతిష్ఠించేందుకు సప్త మహా రుషులు సంకల్పించగా అనుకున్న ముహూర్తానికి కాలయాపన జరగడంతో భీమేశ్వరుడు స్వయంభువుగా వెలసినట్లు పురాణాలు చెప్తున్నాయి. అవే పంచారామ క్షేత్రాలుగా విలసిల్లుతున్నాయి. నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ పంచారామ క్షేత్రాలు.. వాటి విశిష్టతపై ప్రత్యేక కథనం..

సామర్లకోట/ద్రాక్షారామ



# ఓం నమో.. శివ రుద్రాయ..

» కార్తీకమాసంలో దర్శనీయ క్షేత్రాలుగా పంచారామాలు » ఐదు ఆలయాలకు ఎంతో విశిష్టత » నేడు కార్తీక పౌర్ణమి

## వర్ణాలు మారే గునుపూడి సోమేశ్వరుడు

చరిత్ర ప్రసిద్ధికెక్కిన అతి ప్రాచీన దేవాలయాల్లో గునుపూడి శ్రీసోమేశ్వర జనార్ధనస్వామి దేవాలయం ఒకటి. తూర్పు చాళుక్య రాజుల్లో ప్రసిద్ధుడైన చాళుక్యభీముడు ఈ దేవాలయాన్ని మూడో శతాబ్దంలో నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. స్థలం పురాణంలో ఈ క్షేత్రాన్ని పరమ పవిత్రక్షేత్రంగా వర్ణించారు. ఈ దేవాలయం గురించి భీమఖండం, బ్రహ్మాండ పురాణంలోను పేర్కొన్నారు. చంద్రుడే స్వయంగా ప్రతిష్ఠంచడం వల్ల ఇక్కడి శివలింగం అమావాస్య రోజున గోధుమవర్ణంలోను, పౌర్ణమినాడు శ్వేతవర్ణంలో కనిపిస్తుంది. శివలింగ పైభాగమున అన్నపూర్ణ అమ్మవారి విగ్రహం ఉండడం మరో ప్రత్యేకత. ఈశ్వరుడు గంగను శిరస్సుపై ధరించడానికి ప్రతీకగా ఈ విధంగా నిర్మితమైనదని ప్రజల నమ్మకం. ఈ దేవాలయానికి జనార్ధనస్వామి క్షేత్రపాలకుడు అవడంతో ఇక్కడ వివాహం చేసుకుంటే వైవాహిక జీవితం ఎంతో శుభమయంగా సాగుతుందని నమ్మకం.



## యోగ లింగం.. కుమారరామం



సామర్లకోటలోని కుమారరామ భీమేశ్వరాలయం రాష్ట్రంలో ఏకైక యోగలింగంగా, జప, తప, యోగ సాధన చేసే వారికి ప్రశాంతమైన క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. చాణక్య వంశానికి చెందిన భీమమహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది.సామర్లకోట కుమారరామ భీమేశ్వరస్వామి, ద్రాక్షరామ భీమేశ్వరాలయం ఈ రెండు ప్రాకారాలు వాస్తురీత్యా ఒకే అకారం కలిగి ఉంటాయి. నాలుగు దిక్కుల్లో నాలుగు గోపుర ద్వారాలు, లోపలి ప్రాకారం సమతలంగాను రెండు భాగాలు చేశారు. గుడి చుట్టూ రెండంతస్తులు మండపం ఉంది. ఈ మండపం ఎక్కేందుకు తూర్పుభాగాన మెట్లు, లోపలి మండపం నుంచి కిందికి దిగేందుకు దక్షిణం వైపున విఘ్నేశ్వరుని ఆలయం, సూర్యుని గుడి, తూర్పు వైపున గిరిజా సుందరి ఆలయం ఉన్నవి. లోపలి ప్రాకారం మధ్యలో ఉన్న భీమేశ్వరుని ఆలయం చతురస్రాకారంగా ఉండి రెండు అంతస్తులు కలిగి ఉన్నది. కింది అంతస్తులో ప్రతిష్ఠించిన లింగం పైఅంతస్తు కప్పు గుండాపోయి రెండో అంతస్తులోకి ప్రవేశించి రుద్రభాగం పూజింపబడుతోంది.





## ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం ద్రాక్షారామం..



పంచారామాలలో ప్రసిద్ధి గాంచిన ఆరామంగా, త్రిలింగ క్షేత్రాలలో ఒకటిగా, ద్వాదశ జ్యోతిర్లాంగాలలో ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లుతున్న ప్రాచీన శైవక్షేత్రం ద్రాక్షారామం. ఈ క్షేత్రంలో స్వయంభువుడుగా భీమేశ్వర స్వామి, అష్టాదశ శక్తిపీఠాలలో ద్వాదశ శక్తి పీఠంగా మాణిక్యాంబ అమ్మవారు పూజలు అందుకుంటున్నారు. ద్రాక్షారామ క్షేత్ర మహాత్యం గురించి వ్యాసుడు తన భీమఖండంలో దక్షారామత్పరం నభూతో నభవిష్యతిగా స్తుతించాడు. కవి సార్వభౌముడు శ్రీనాధుడు ద్రాక్షారామ వంటి క్షేత్రం, భీమేశ్వరుని వంటి దైవం, సప్తగోదావరి వంటి తీర్థరాజం ఇలలోలేదని పేర్కొన్నాడు. భీమేశ్వరుని ఆలయం క్రీశ 892-922 కాలంలో నిర్మాణం ప్రారంభించినట్లు ఆలయంలో ఉన్న శిలాశాసనాల ద్వారా తెలుస్తున్నది. చాళుక్యరాజు మొదటి భీమునికాలంలో నిర్మాణం జరిగినట్లు ఆధారాలు ఉన్నాయి. కార్తీకమాసంలో సప్తగోదావరిలో పుణ్యస్నానమాచరించి భీమేశ్వరుని దర్శిస్తే సర్వపాపాలు హరిస్తాయని భక్తుల విశ్వాసం. భీమేశ్వరునికి సూర్యభగవానుడు తొలి అర్చన చేసినట్లు చెబుతారు.

## దేవేంద్రుడు ప్రతిష్ఠించిన అమరేశ్వరస్వామి






అమరావతిలో శివలింగాన్ని దేవతల రాజైన ఇంద్రుడు ప్రతిష్ఠించాడని స్థలపురాణం. తారకాసురుని మెడలోని కుమారస్వామి ఛేదించిన ఆత్మలింగం ఐదు ముక్కలుగా పగిలి ఐదు క్షేత్రాలలో పడింది. అందులో అమరావతిలో పడిన భాగాన్ని దేవతలకు అధిపతి అయిన దేవేంద్రుడు ప్రతిష్ఠించినట్టు స్థల పురాణంలో ఉంది. ఇక్కడ శివలింగం అత్యంత ఎత్తుగా ఉండడంతో అర్చకులు పీఠం ఎక్కి అభిషేకాలు చేస్తుంటారు. ఎత్తు పెరగకుండా ఉండేందుకు బృహస్పతి ఆదేశాల మేరకు మేకు కొట్టడంతో శివలింగం పైభాగంలో రక్తం మరక ఏర్పడినట్టుగా చెబుతారు. ఇప్పటికీ ఆ మరక కనిపిస్తుంది. ఈ శివలింగాన్ని శ్రీరామ చంద్రుడు పూజించాడని చెప్తారు. అమరుల నివాసంగా మారిన ప్రాంతంగా అమరావతి అనే పేరు వచ్చిందని పురణాకథనం.. బాలచాముండికా సమేతుడైన అమరేశ్వరస్వామి భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు.

## విష్ణుమూర్తి ప్రతిష్ఠించిన క్షీరారాముడు..



క్షీరపురి (పాలకొల్లు)లో పార్వతీ సమేత క్షీరారామలింగేశ్వరస్వామి కొలువుతీరి ఉన్నారు. స్కాంధ పురాణ ఆధారంగా ఆలయ చరిత్ర గురించి తెలుస్తోంది. తారకాసురుడిని వధించడానికి శివుని కుమారుడు కుమారస్వామి భీకర యుద్ధం చేసి తారాకాసురుడి దేహంలో ఉన్న అమృతలింగం ఖండించాడు. అందులో శిరోభాగం క్షీరపురి క్షేత్రంలో పడడంతో శ్రీమహావిష్ణువు ఆ ఖండభాగాన్ని ప్రతిష్ఠించినట్టు తెలుస్తోంది. 918 ప్రాంతంలో మొదటి చాణిక్య భీముడు ఇక్కడ ఆలయనిర్మాణం చేపట్టినట్టు చరిత్ర ఆధారంగా తెలుస్తోంది. అనంతరం శాతవాహనులు, ఇక్ష్వాకులు, తూర్పు చాణుక్యుల పాలనలో ఆలయం అభివృద్ధి చెందింది. దీంతోపాటు 120 అడుగుల ఎత్తున 9 అంతస్తుల్లో గాలిగోపురం నిర్మించి పైభాగంలో శిఖరాలను ప్రతిష్ఠించారు. ఈ ఆలయంలో పంచగణపతులు, శివ పంచాయతన దేవాలయం, పంచ లింగాలు, పంచదేవేర్లు, పంచ మండపాలు, పంచ ద్వారాలు, పంచ నందులు, పంచ శిఖరాలు ఉండడం విశేషం. ఇక్కడి శివ లింగం తెల్లని పాల రంగులో ఉంటుంది. క్షీరారామంలో ఓరోజు బస చేస్తే ఒక ఏడాది ఉన్నట్లేనని నమ్మకం.



## దర్శనీయ క్షేత్రాలు

**కార్తీకమాసంలో జిల్లాలో పలు ఆలయాలు భక్తులతో కళకళలాడతాయి. వీటిలో ముఖ్యమైనవి.**

### ● అన్నవరం సత్యదేవుడి పుణ్యక్షేత్రం



రత్నగిరి కొండపై హరి హరహిరణ్యగర్భ త్రిమూర్త్యాత్మక స్వరూపుడిగా అనంతలక్ష్మీ సత్యదేవితో కలిసి శ్రీ సత్యదేవుడు వెలిశాడు. కరనామ సంవత్సర శ్రావణ శుద్ధ విధియనాడు స్వామి అన్నవరం గ్రామంలో పంపానది తీరాన రత్నగిరిపై అంకుడి చె ట్టుకింద దర్శనమిస్తారని చెబుతారు. 125ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం ఖరనామ సంవత్సర శ్రావణ శుద్ధ విధియ 1891, ఆగస్టు 6న నిర్మించారు.

### ● అంతర్వేది లక్ష్మీనరసింహుడి ఆలయం

దక్షిణ భారతదేశాన్ని పాలించిన పల్లవరాజులు క్రీస్తుశకం 5వ శతాబ్దంలో అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని నిర్మించారు. నౌక వ్యాపారి కొప్పనాతి ఆదినారాయణ దీన్ని పునర్నిర్మించారు.

### ● అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వరుడు

గౌతమీ గోదావరి నదీతీరాన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లిలో శ్రీ విఘ్నేశ్వరుడు దక్షిణాభిముఖుడై ఉన్నాడు.ఆలయం లో దక్షిణ సింహద్వారం గుండా శ్రీవిఘ్నేశ్వరుడిని, తూర్పు సింహద్వారంనుంచి క్షేత్ర ప్రభువును దర్శించవచ్చు.

### ● పిఠాపురం పాదగయ...

ఒకప్పుడు పీఠికాపురం.. పిఠాపురంగా ప్రసిద్ధి చెందింది. శివకేశవ పుణ్యక్షేత్రంగా భక్తులుదర్శించుకుంటున్నారు. దేశంలోని త్రిగయాలలో ఒకటిగా పిఠాపురం పాదగయ క్షేత్రంగా విరాజిల్లుతోంది.

● చినవెంకన్నగా ప్రసిద్ధి చెందిన ద్వారకాతిరుమల వేంకటేశ్వరుడు భక్తులకు కొంగు బంగారమై వెలసిల్లాడు. శని, ఆదివారాల్లో రద్దీగా ఉంటుంది.

## ఒకే రోజులో పంచారామాల యాత్ర

» ఆర్టీసీ ప్రత్యేక బస్సులు
» ఐదు క్షేత్రాలు సందర్శించేలా రూట్
» వారాంతాల్లో వెళ్లి రావొచ్చు



అమలాపురంలో పంచారామ క్షేత్రాల దర్శనం కోసం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు

**కాకినాడ నుంచి ఇలా...**

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 14: కార్తీక మాసంలో ప్రత్యేక దర్శనాల కోసం ఆర్టీసీ పంచారామల టూర్ ప్యాకేజీని రూపొందించింది. ఒకేరోజులో ఈ ఐదు ఆలయాలను వెళ్లి వచ్చేలా ఆర్టీసీ స్పెషల్ ప్యాకేజీని అందుబాటులో ఉంచింది. కాకినాడ బస్టాండ్ నుంచి రాత్రి 8 గంటలకు బస్సు బయలుదేరుతుంది. ముందుగా అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, చివరిగా సామర్లకోట దర్శనం జరుగుతుంది. అనంతరం ప్రయాణికులతో బస్సు మరుసటిరోజు రాత్రికి కాకినాడ డిపోకు చేరుతుంది. కార్తీకమాసంలో ప్రతి శని, ఆదివారాల్లో అనగా నవంబరు 16, 17, 23, 24, 30, డిసెంబరు 1 తేదీల్లో బస్సు పంచారామ క్షేత్రాలకు బస్సు రాత్రి 8 గంటలకు బయలు దేరుతుంది. కాకినాడనుంచి పంచారామ టూర్ టికెట్ ధరలు ఎక్స్‌ప్రెస్ రూ.910, అల్ట్రా డీలక్స్‌కు రూ.1120, సూపర్ లగ్జరీకి రూ.1160గా ఉన్నాయి.

### పర్యటన ఇలా..

కాకినాడనుంచి నేరుగా పంచారామాల్లో ఒకటమైన అమరావతికి ముందు వెళ్తారు. అక్కడి అమరలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకుని అక్కడి నుంచి పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి వెళ్తారు. అక్కడ సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. అనంతరం పాలకొల్లు బయలుదేరి వెళ్లి అక్కడి క్షీరరామ లింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు. తర్వాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామానికి బయలుదేరతారు. అక్కడ భీమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. అక్కడి నుంచి చివరిగా కాకినాడ జిల్లా సామర్లకోటలోని కుమారభీమేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత బస్సు కాకినాడ డిపోకి చేరుకోవడంతో యాత్ర ముగుస్తుంది. ప్యాకేజీలో భాగంగా కేవలం బస్సు ప్రయాణం మాత్రమే ఉంటుంది. ఆహారం, అక్కడి ఎంట్రీ టికెట్లు వంటివి యాత్రికులే చూసుకోవాలి.

### టికెట్ బుకింగ్ ఇలా..

ప్రత్యేక బస్సులకు టికెట్‌లను కాకినాడ బస్ డిపోలో, ఆన్‌లైన్‌లో, ఆథరైజ్డ్ ఏజెంట్ల వద్ద ముందుగా పొందవచ్చు. భక్తులు బస్సు సరిపడా ఉండి కోరితే కావాల్సిన ప్రదేశానికి బస్సులు నేరుగా కూడా పంపుతారు. అద్దె ప్రాతిపదికన కూడా మొత్తం బస్సును బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఆయా బస్సుల రిజర్వేషన్ కోసం 9959225564, విచారణ కోసం 9959225543 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

**అమలాపురం నుంచి ఇలా వెళ్లొచ్చు**

అమలాపురం రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పంచారామ పుణ్యక్షేత్రాలను ఒకే రోజున దర్శించుకునే వీలుగా ప్రత్యేక బస్సులను అమలాపురం నుంచి కూడా ఏర్పాటు చేశారు. అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట ఆలయాలను దర్శించవచ్చు. ప్రతీ ఆదివారం రాత్రి 7 గంటలకు అమలాపురం నుంచి ప్రత్యేక బస్సు బయలుదేరుతుంది. కార్తీకమాసంలో ఈనెల 17, 24 తేదీల్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఉద్యోగులు, వ్యాపారుల కోరిక మేరకు ఈనెలలో ప్రతి శనివారం రాత్రి 7గంటలకు బస్సులు బయలుదేరి ఆదివారం సెలవు రోజు కావడం వల్ల పంచారామాలను దర్శించుకునే విధంగా ఈనెల 16, 23 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. అమలాపురం నుంచి పెద్దలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసుకు రూ.950, అల్ట్రా డీలక్స్‌కు రూ.1170, సూపర్‌లగ్జరీ బస్సుకు రూ.1220, పిల్లలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసుకు రూ.720, అల్ట్రాడీలక్స్‌కు రూ.880, సూపర్ లగ్జరీకి రూ.920 టిక్కెట్ ధర నిర్ణయించారు.

### అడ్వాన్స్ బుకింగ్ సదుపాయం

కార్తీకమాసంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులకు అడ్వాన్స్ బుకింగ్ సదుపాయం ఉందని డిపో మేనేజర్ సీహెచ్ఎస్ఎన్ మూర్తి తెలిపారు. యాత్రలకు వెళ్లేవారు అసిస్టెంట్ మేనేజర్ సెల్ 7013868687ను సంప్రదించవచ్చు. అడ్వాన్స్ రిజర్వేషన్‌కోసం 9959225576, 7382909620 నెంబర్లలోను సంప్రదించవచ్చు.

## ఏకాదశ రుద్రుల దర్శనయాత్ర

అంబాజీపేట, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసంలో ఏకాదశ రుద్రుల శైవక్షేత్రానికి జాతీయస్థాయిలో గుర్తింపు రావడంతో భక్తులు వేలసంఖ్యలో తరలివస్తున్నారు. 450 శతాబ్దాల చరిత్ర కలిగిన జగన్నతోట ప్రభల ఉత్సవానికి 2020లో ప్రధాని మోదీ ఏకాదశ రుద్రుల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలంటూ అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశయూత్ సభ్యులకు లేఖను రాశారు. శృంగేరీ పీఠాధిపతి ఏకాదశ రుద్రులపై లేఖను అందించారు. ఈ ఏడాది ఢిల్లీలో జరిగిన 74వ రిపబ్లిక్ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఏకాదశ రుద్రు ప్రభల శకటం వెళ్లడంతో జాతీయస్థాయిలో మరింత గుర్తింపు లభించింది. దీంతో కార్తీకమాసం సందర్భంగా ఏకాదశ రుద్రుల దర్శనానికి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఏకాదశ రుద్రులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లో కొలువై ఉన్నారు. అంబాజీపేట మండలంలో 9 గ్రామాలుండగా అయినవిల్లి, అమలాపురం మండలాల్లో నేదునూరు, పాలగుమ్మి గ్రామాలున్నాయి. కార్తీకమాసంతోపాటు ఇతర రోజుల్లో ఏకాదశ రుద్రులను ఒకేరోజు దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమని పండితులు చెబుతారు. వ్యాఘ్రేశ్వరం వ్యాఘ్రేశ్వరస్వామి (విశ్వేశ్వరరుద్రుడు), గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వరస్వామి(సర్వేశ్వరరుద్రుడు), నేదునూరు చెన్నమల్లేశ్వరస్వామి(తికాగ్నికాలరుద్రుడు), కె.పెదపూడి మేనకేశ్వరుడు (మహాదేవ రుద్రుడు), పుల్లేటికుర్రు అభినవ వ్యాఘ్రేశ్వరస్వామి(శ్రీమన్మహాదేవరుద్రుడు), ముక్కామల రాఘవేశ్వరస్వామి(కాలాగ్నిరుద్రుడు), వక్కలంక విశ్వేరస్వామి(త్రిపురాంతక రుద్రుడు), మొసలపల్లి మధుమానాంత భోగేశ్వరస్వామి(నీలకంఠ రుద్రుడు), పాలగుమ్మిచెన్నమల్లేశ్వరుడు(మృత్యుంజయ రుద్రుడు), గంగలకుర్రు చెన్నమల్లేశ్వరస్వామి(సదాశివరుద్రుడు), ఇరుసుమండ ఆనందరామేశ్వర స్వామి (త్ర్యంబకేశ్వర రుద్రుడు)లను దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమని చెబుతున్నారు.

### కొవ్వూరు నుంచి ప్రత్యేక బస్సులు

ఏకాదశ రుద్రుల దర్శనం కోసం కొవ్వూరు ఆర్టీసీ డిపో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. గతేడాది కూడా కొవ్వూరు డిపో నుంచి 100 బస్సుల వరకు రావడంతో ఈ ఏడాది దర్శనాల కోసం అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దర్శనాల కోసం సోషల్‌మీడియా ద్వారా ప్రచారం నిర్వహించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అల్పాహారం, విందు ఏర్పాటు చేసేందుకు ఆయా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబరు 18, 25 తేదీల్లో ప్రత్యేక బస్సులను కొవ్వూరు డిపో నుంచి వస్తాయి.

## ఒకే కాన్పులో ముగ్గురు...

జీజీహెచ్(కాకినాడ) నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు ఓ గర్భిణీ జన్మనిచ్చింది. పశ్చిమగోదావరి జిల్లా, తణుకుకి చెందిన తపస్విని నిండు గర్భిణీ కావడంతో కుటుంబీకులు తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేయడంతో ఈనెల 6న జీజీహెచ్‌కు తరలించారు. ఈ నెల 8న మధ్యాహ్నం 1.34 నిమిషాల 34 సెకన్‌లకు మగ బిడ్డ, 1.34 నిమిషాల 48 సెకన్‌లకు ఆడబిడ్డ, 1.35 నిమిషాల 54 సెకన్‌లకు మరో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. గైనిక్ విభాగాధిపతి డాక్టర్ అనురాగమయి సూచనలతో గైనిక్ వైద్యులు కాన్పు చేయగా పిడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ డి.మాణిక్యాంబ ఆధ్వర్యంలో డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు బృందం ముగ్గురు శిశువులను పూర్తి ఆరోగ్యవంతులుగా చేశారు. పిల్లలు పూర్తి ఆరోగ్యవంతులు కావడంతో తండ్రి తానేటి రాజు, తల్లి తపస్విని గైనిక్, పిడియాట్రిక్స్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఒకే కాన్పులో జన్మించిన ముగ్గురు కవలలు

## సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

**● జిల్లా సహకార అధికారి వెంకటకృష్ణ ● డీసీవో, డీసీసీబీల్లో సహకార వారోత్సవాలు ప్రారంభం**

కాకినాడ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సహకార వ్యవస్థ బలోపేతానికి అందరూ కృషిచేయాలని కాకినాడ జిల్లా సహకార అధికారి(డీసీవో) జి.వెంకటకృష్ణ కోరారు. 71వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా సహకార సదన్, డీసీవో కార్యాలయం, నాగమల్లితోట జంక్షన్‌లోని డీసీసీబీలోనూ డీసీవో సప్తవర్ణ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 20 వరకు సహకార వారోత్సవాలు జరుగుతాయన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర అంశంపై వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహకార వ్యవస్థ ఏర్పడి 120 ఏళ్లు పైబడినా అనుకున్నంత ఫలితాలు సాధించలేదన్నారు. డీసీసీబీ సీఈవో నరసింహారావు మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రైతునేస్తం కింద రూ.545 కోట్లు రుణాలిచ్చామన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 298 పీఏసీఎస్‌ల ద్వారా 6.50 లక్షల మంది సభ్యులకు మెరుగైన సేవలందిస్తున్నామని తెలిపారు. సహకార వారోత్సవాలు ప్రాముఖ్యతపై వారోత్సవాల ఇన్‌ఛార్జ్ ఆదిమాలం వెంకటేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎమ్ సోము నాయుడు, డీసీసీబీ జీఎం పి.ప్రవీణ్‌కుమార్, డీఎల్‌సీవో దుర్గాప్రసాద్, డీజీఎం శ్రీధర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



సహకార వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు

## పారామెడికల్ కోర్సులకు 19న కౌన్సెలింగ్

జీజీహెచ్(కాకినాడ), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పారా మెడికల్ కోర్సుల్లో 2024-2025 విద్యా సంవత్సరానికిగాను లెఫ్ట్ ఓవర్ సీట్ల ప్రవేశానికి కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఈనెల 19న కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఉభయ గోదావరి జిల్లాకి చెందిన దరఖాస్తుదారులు ఈనెల 19న మధ్యాహ్నం 2 గంటలకు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ఆర్ఎంసీ అధికారులు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు https://rmckakinada.com వెబ్‌సైట్‌లో చూడాలన్నారు.



దర్శనానంతరం దేవస్థానం అధికారులతో సుస్మిత

## సత్యదేవుని సన్నిధిలో మెగాస్టార్ కుమార్తె

అన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన రత్నగిరిపై గురువారం జరిగిన ఆత్మీయురాలి వివాహానికి మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుస్మిత హాజరయ్యారు. సత్యదేవుని ఆలయానికి వెళ్లిన ఆమెకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సత్యదేవుని దర్శించుకుని పూజలు చేశారు. వేద పండితులు వేదాశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు కొండలరావు, బలువు సత్యశ్రీనివాస్, గంటా విష్ణు, పోల్నాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ దినేష్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న భద్రయ్య

## అంతరిక్ష యాత్రకు అవకాశం కల్పించాలని వినతి

చింతూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అంతరిక్ష యాత్ర చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని దూబి భద్రయ్య కొంతకాలంగా పలువురు అధికారులను అభ్యర్థిస్తున్నాడు. గురువారం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ని కలిసి వినతిపత్రం అందజేశాడు. మండలంలోని కొత్తపల్లికి చెందిన ఆదివాసీ యువకుడైన భద్రయ్య 2016 మే 20న ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించాడు. అంతరిక్ష యాత్ర తన లక్ష్యమంటున్నాడు. ప్రభుత్వం తనకు అవకాశం కల్పించే దిశగా చొరవ తీసుకోవాలని కలెక్టర్‌ని కోరినట్టు భద్రయ్య 'ఆంధ్రజ్యోతి'కి తెలిపాడు.

## అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు 17న క్రీడాకారుల ఎంపిక

సామర్లకోట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తరఫున పురుషులు, మహిళా క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను ఈ నెల 17న కాకినాడ జిల్లా సామర్లకోట అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్టు కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులు 85 కిలోల లోపు బరువు ఉన్నవారు, మహిళలు 75 కిలోల లోపు బరువు వున్న వారు హాజరుకావాలన్నారు. ట్రయల్ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. వారు డిసెంబరు 5 నుంచి 8వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపాన గల సంతనూతులపాడులో జరిగే 71వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో ఉమ్మడి జిల్లా తరఫున పాల్గొంటారన్నారు.



హార్బర్ ప్రాంతంలో టెట్రా ప్యాడ్స్‌ను ఢీకొని ముక్కలైన బోటు

## బండరాళ్లను ఢీకొట్టి ముక్కలైన బోటు

కొత్తపల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తున్నాయి. సముద్రం ఉప్పొంగుతోంది. గురువారం ఉదయం కాకినాడ జిల్లా ఉప్పాడ-అమీనబాద్ మినీ హార్బర్ ప్రాంతం నుంచి బొందు సంజీవి బోటు వేటకు వెళ్లింది. ఒడ్డుకు చేరే క్రమంలో కెరటాల ఉధృతికి హార్బర్ మొగలో వేసిన టెట్రా ప్యాడ్స్ రాళ్లను ఢీకొని ముక్కలైంది. బోటులో ఉన్న సంజీవిని, మిగిలిన మత్స్యకారులను దగ్గర్లో ఉన్న మత్స్యకారులు రక్షించారు. బోటు ముక్కలవ్వడంతో దానిలో ఉన్న వలలు సముద్రంలో కొట్టుకుపోయాయని మత్స్యకార నాయకుడు సూరాడ రాజు చెప్పారు. సుమారు రూ.4 లక్షల నష్టం వాటిల్లిందన్నారు.

## వీరభద్రుడి సంబరంలో అపశృతి

### పూనకంతో మహిళ మృతి

కరప, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరపమండలం గురజనాపల్లి శివారు అడవిపూడిలో గురువారం వీరభద్రుడి సంబరంలో అపశృతి జరిగింది. వీరభద్రుడి సంబరానికి అదే గ్రామానికి చెందిన గెద్దాడ సత్యనారాయణ, అతని భార్య సత్యవతి వెళ్లారు. సంబరం జరుగుతుండగా సత్యవతిపై వీరభద్రుడు పూనడంతో ఆమె భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. అకస్మాత్తుగా కడుపులో మంట రావడంతో కుటుంబ సభ్యులు నీళ్లు పట్టించి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలి భర్త సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు కరప ఎస్ఐ తోట సునీత తెలిపారు.




రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో జరిగిన బాలల దినోత్సవ సభలో మాట్లాడుతున్న తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి

## నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివా

- పట్టుదలతో శ్రమిస్తే విజయం సాధ్యం: పీడీజే గంధం సునీత
- భవిష్యత్తుపై అవగాహన ఉండాలి: కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): 'నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకున్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటే మంచి అవకాశాలు రావనేది ఒక అపోహ మాత్రమే' అని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి బాలల దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉన్నత లక్ష్యాలను సాధించడం తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం అనే విధానాలపై ఆధారపడి ఉండదన్నారు. లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలే విజయానికి చేరువ చేస్తుందన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకోర్చి పిల్లలను బడికి పంపిస్తారని, వాళ్లు మంచి స్థానానికి చేరాలని ఉపాధ్యాయులు భావిస్తారని.. వారి పేరును నిలిపేలా పిల్లలు ఇష్టంతో కష్టబడి చదువుకోవాలన్నారు. విద్యతో పాటు క్రీడలకూ తగిన ప్రాధాన్యమిస్తే అపజయాలను తట్టుకుని విజయాల వైపు దూసుకుపోయే మానసిక ధైర్యం వస్తుందన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత అనేవి మంచి జీవితాన్ని సొంతం చేస్తాయన్నారు. పిల్లలతో సమయం గడపడం ఆనందంగా ఉందన్నారు. వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహన ఉండాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించడం సాధ్యపడుతుందన్నారు. జీవితంలో నిరంతర సాధన చేసి వారు ఎంచుకున్న రంగాల్లో రాణించిన వాళ్లు మన కళ్ల ముందు ఎందరో ఉన్నారన్నారు. గడిచిపోయిన కాలం ఎన్నటికీ తిరిగిరాదనే సత్యాన్ని నెమరు వేసుకుంటూ ప్రస్తుత సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలకు మంచి నడవడిక అలవర్చడంలో ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాల్సి ఉంటుందని చెప్పారు. తొలుత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతిప్రకాశనంతో వేడుకలను ప్రారంభించారు. బాలల హక్కుల వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పిల్లల జాతీయ నేతల వేషధారణ, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.ప్రకాశ్‌బాబు, జేసీ చిన్నరాముడు, ఐసీడీఎస్ పీడీ విజయకుమారి, డీఎస్ఈవో కె.వాసుదేవ రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

### లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం కావాలి: పీడీజే

డిసెంబరు 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఆదేశించారు. గురువారం ఆమె పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించారు. పెండింగులో ఉన్న ఆ విధమైన కేసుల జాబితాను డీఎల్ఎస్ఏకి అందజేయాలన్నారు.

## మర్డర్ ఫర్ గెయిన్ కేసులో భార్యభర్తలకు జీవిత ఖైదు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మర్డర్ ఫర్ గెయిన్ కేసులో భార్యభర్తలకు జీవిత ఖైదు, రూ.5వేలు జరిమానా విధిస్తూ రాజమహేంద్రవరం 9వ అడిషనల్ జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం.మాధురి గురువారం తీర్పునిచ్చారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం గ్రామానికి చెందిన తురుబిల్లి రోహిణి (31) ఆమె తల్లితో కలిసి క్వారీ కెనాల్ రోడ్డులో వారి ఇంట్లో ఉండేవారు. అనంతపురానికి చెందిన చెక్కా పవన్‌కుమార్ యాదవ్ అలియాస్ యాదవ్, అతని భార్య కళ్ళు లక్ష్మి అలియాస్ లక్కీ రోహిణి ఇంట్లో పోర్షన్‌లో అద్దెకు దిగారు. 2020 జూన్ 26న ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో రోహిణీని యాదవ్, లక్ష్మి హత్యచేసి బంగారు గొలుసు లాక్కుని ఆమె తల్లిని గాయపరిచి పారిపోయారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు ధవళేశ్వరం పోలీసులు మర్డర్ ఫర్ గైన్ కేసుగా నమోదు చేశారు. ఈ కేసులో అప్పటి ఎస్పీ ఉత్తర్వుల మేరకు అప్పటి సీఐ ఎ.శ్రీను సమగ్ర దర్యాప్తు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. విచారణలో పీపీ పీవీఎస్‌బీ రాజు ప్రాసిక్యూషన్ తరఫున బలమైన వాదనాలు వినిపించారు. నేరం రుజువు కావడంతో దంపతులకు జీవిత ఖైదు, జరిమానా విధించారు.

## కట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య

### పుట్టినరోజు జరుపుకున్న రెండు రోజులకే...!

గొల్లప్రోలు రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): భర్త, అత్తమామల కట్నం వేధింపులు భరించలేక రైల్లోంచి దూకి వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం చదలాడ గ్రామానికి చెందిన వరుపుల దివ్య (28)కి గొల్లప్రోలు పట్టణానికి చెందిన తొగరు రమేష్‌తో మూడేళ్ల క్రితం వివాహమైంది. అప్పటి నుంచీ భర్త, అత్తమామలు అదనపు కట్నం కావాలని సూటిపోటి మాటలతో వేధించేవారని దివ్య పలుమార్లు తల్లిదండ్రులు, బంధువులకు చెప్పి బాధపడేది. బుధవారం సాయంత్రం పిఠాపురంలోని తల్లీపిల్లల ఆసుపత్రికి వచ్చిన ఆమె తాను పిఠాపురం రైల్వే స్టేషన్‌లో ఉన్నానని... భర్త, అత్తమామల వేధింపులు భరించలేక చనిపోతున్నానంటూ బంధువుల ఫోన్లకు మెసేజ్ పెట్టింది. దీంతో కుటుంబసభ్యులు వెతుకులాట ప్రారంభించారు. మల్లవరం, దుర్గాడ రైల్వేగేటు మధ్య దివ్య ట్రాక్ పక్కనే పడి ఉండడాన్ని గుర్తించారు. ఆమె రైలు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు తుని రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. కట్నం వేధింపులతోనే ఆమె చనిపోయిందని తెలిపారు. కాగా ఈ నెల 11న కుటుంబసభ్యులతో కలిసి పుట్టినరోజు జరుపుకోవడంతో పాటు తాను ప్రెగ్నెంట్ అని చెప్పిందని, అదే సమయంలో అత్తింటివారు సూటిపోటి మాటలతో హింసిస్తున్నారని బాధపడినట్టు దివ్య సోదరుడు చెప్పాడు. ఇంతలోనే ఇలా జరుగుతుందని భావించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తుని రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



దివ్య (పాత చిత్రం)

## బాలిక అదృశ్యం కేసులో వీడిన మిస్టరీ

### యువకుడి అరెస్టు... పోక్సో కేసు నమోదు

ప్రత్తిపాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మినర్వా జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన బాలిక అదృశ్యం మిస్టరీ కేసు వీడింది. బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన యువకుడిని ప్రత్తిపాడు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్ఐ ఎస్.లక్ష్మీకాంతం విలేకరులకు వివరించారు. ఎస్ఐ కథనం మేరకు.. కొడవలి గ్రామానికి చెందిన బాలిక అక్టోబరు 22న ప్రత్తిపాడు మినర్వా కాలేజీ నుంచి అదృశ్యమైనట్టు బాలిక తల్లి నూకరత్నం ప్రత్తిపాడు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కుమార్తె అదృశ్యంపై బాలిక తల్లిదండ్రులు ప్రత్తిపాడులో మీడియా సమావేశం నిర్వహించి ఎక్కడ ఉందో ఆచూకీ తెలపాలని కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎస్పీ విక్రాంత్‌పాటిల్, డీఎస్పీ శ్రీహరిరాజు సూచనల మేరకు ప్రత్తిపాడు సీఐ బి.సూర్య అప్పారావు పర్యవేక్షణలో ఎస్ఐ లక్ష్మీకాంతం బాలిక అదృశ్యం కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఇందుకోసం రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో దర్యాప్తు ముమ్మరంగా నిర్వహించి ఎట్టకేలకు బాలిక ఆచూకీ కనుగొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కొడవలి గ్రామానికి చెందిన బొద్దు ప్రకాష్ అనే జాన్‌ను ప్రత్తిపాడు శివారు పాదాలమ్మ గుడి వద్ద పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. బాలిక ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఈ కేసులో నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. .

## గమ్ అంటించాడని గుంజీలు తీయించారు

కాట్రేనికోన, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఒక విద్యార్థి మరో విద్యార్థికి గమ్ అంటించాడన్న కోపంతో ఉపాధ్యాయుని ఆదేశంతో గుంజీలు తీసిన విద్యార్థి ఆసుపత్రి పాలయ్యాడు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పి.లక్ష్మివాడ హైస్కూల్లో చదువుతున్న మడికి రవితేజ మరో విద్యార్థికి గమ్ అంటించాడు. ఈ ఆరోపణతో 110 గుంజీలు తీయాలని రవితేజ ఉపాధ్యాయుడు ఆదేశించాడు. గుంజీలు తీసిన అనంతరం అతడు మోకాళ్ల వాపుతో కాట్రేనికోన పీహెచ్‌సీకి వచ్చాడు.



గొంటివేపిలో సాగు చేసిన మినుము పంట



గన్నవరంలో సాగు చేసిన లంక పొగాకు పంట

## మిర్చి... నష్టాలు మూటగట్టి!

> రెండు దశాబ్దాలుగా విరామం లేకుండా మిర్చి సాగు
> మూడేళ్లుగా వరస నష్టాలతో కుదేలు
> ఈసారీ అంతంతమాత్రమే.
> ప్రత్యామ్నాయంపై రైతుల చూపు
> ఏజెన్సీలో పెరిగిన వినుము, లంక పొగాకు సాగు

ఎటపాక, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మన్యంలో సిరులు పండించే మిర్చి పంటను ఈ ఏడాది రైతులు అంతంతగానే సాగు చేశారు. ఒకప్పుడు చిన్న, సన్నకారు రైతులకు సిరులు కురిపించే కల్పవృక్షంగా మారిన మిర్చి సాగును ఈసారి పంట మార్పిడి విధానంతో తగ్గించారు. గతంలో పది ఎకరాలు సాగు చేసిన రైతులు ఈసారి రెండు ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. సన్న, చిన్నకారు రైతులైతే మిర్చి సాగు దరిదాపుల్లోకి పోలేదు. తమవల్ల కాదని చెప్తున్నారు. గత మూడేళ్లుగా వరుస నష్టాలు చవిచూసి కుదేలైన వారు ఈసారి మిర్చి సాగుకు ఆసక్తి కనబర్చలేదు. ప్రత్యామ్నాయంగా మినుము, లంగ పొగాకు సాగువైపు అడుగులు వేస్తున్నారు. దీంతో ఏజెన్సీలో ఈసారి మినుము పంట సాగు విస్తీర్ణం పెరిగినట్టు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు.

మన్యంలో సిరులు కురిపించే మిర్చి పంటను రెండు దశాబ్దాలకు పైగా రైతులు విరామం లేకుండా సాగు చేస్తున్నారు. ఐదారేళ్ల క్రితం ఎటపాక మండలంలో ఐదారు వేల ఎకరాల్లో సాగు అయ్యేది. ఆ సమయంలో దిగుబడి కూడా ఆశాజనకంగా వచ్చి లాభాలు అధికంగా చూసేవారు. దాంతో జగదల్‌పూర్, గుంటూరు తదితర ప్రాంతాల నుంచి మిర్చి కొనుగోలు వ్యాపారస్తులు ఇక్కడకు వచ్చి... ఈ ప్రాంత రైతులకు పంట సాగుకు ముందే పెట్టుబడులు ఇచ్చి వేళ్లేవారు. అలా పండిన పంటను రైతులు వారికి అమ్ముకునేవారు. కాగా ఐదారేళ్లుగా వ్యాపారస్తులు ఈ ప్రాంత రైతులకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావట్లేదు. మిర్చి రైతులకు వరస నష్టాలు, ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవడమే కారణం. ఈ కారణంగా ఏజెన్సీ మండలాల్లో గత రెండేళ్లుగా మిర్చి సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. గతేడాది సుమారు 3,300 ఎకరాల్లో సాగు అవ్వగా ఈ ఏడాది కేవలం 1,800 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. రైతులు పంట సాగు చేయాలా వద్దా అనే సందిగ్ధంలో ఉండి గత నెల చివరి వరకు సాగు చేశారు.

మన్యంలో మిర్చి రైతులు గత మూడేళ్లుగా వరుస నష్టాలను చూవిచూస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా రాక నష్టాలు మూటగట్టుకున్నారు. మిర్చి పంటకు నల్లి తామర పురుగుతో పాటు వైరస్‌లు సోకడంతో ఆదిలోనే పంట నాశనమైంది. ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టుబడులు పెట్టి అప్పులపాలయ్యారు. ఎకరా మిర్చి తోటలో బస్తా మిర్చిని కూడా సేకరించలేకపోయారు. 10 ఎకరాలు పైబడి సాగు చేసిన రైతులు నట్టేట మునిగారు. అప్పులిచ్చిన వారికి ఇంట్లోని బంగారం, బయట రూ.5 నుంచి రూ.10 వడ్డీకి తెచ్చి సగం అప్పులు తీర్చారు. ఈ ఏడాది పంట అమ్మిన తర్వాత తీర్చుతామంటూ ఒప్పందాలు చేసుకుంటున్నారు.

### మిర్చి బదులు లంక పొగాకు

**మండలపు సత్యనారాయణ, రైతు, గన్నవరం**



గత ఏడాది పది ఎకరాల్లో రూ.11లక్షల పెట్టుబడితో మిర్చి పంట సాగు చేశాను. నల్లితామర పురుగు ఆశించడంతో పంట పూర్తిగా దెబ్బతింది. సుమారు 10 లక్షల వరకు నష్టపోయాను. ఈసారి మిర్చి బదులు పది ఎకరాల్లో లంక పొగాకు సాగు చేశాను. మిర్చిని పూర్తిగా వదిలేశాను. లంక పొగాకు కూడా ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది.

### మిర్చితో రూ.3 లక్షలు నష్టపోయా

**చిచ్చడి బాలరాజు, రైతు, కృష్ణవరం**



గత ఏడాది రెండు ఎకరాల్లో మిర్చి సాగు చేశాను. నల్లితామర పురుగు, వైరస్ ప్రభావంతో పంట దిగుబడి లేకుండా పోయింది. పెట్టుబడి పెట్టిన రూ.3లక్షలు నష్టం వాటిల్లింది. ఇక మిర్చి సాగు చేయకూడదని నిర్ణయించుకున్నా. ఈ ఏడాది రెండు ఎకరాల్లో లంక పొగాకు సాగు చేశాను. పంట ప్రస్తుతం బాగానే ఉంది. ప్రయివేట్ కంపెనీ వారు క్వింటాకు పదహారు వేలు ఇస్తామని చెప్పారు.

### ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల ఆసక్తి

మిర్చి పంటకు వరస నష్టాలతో రైతులు ఏడాది ప్రత్యామ్నాయ పంటల సాగువైపు ఆసక్తి కనబరుస్తున్నారు. దాంతో విలీన మండలాల్లో ఈసారి మిర్చికి బదులు మినుము, లంక పొగాకు, జామాయిల్ పంటల సాగు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఎటపాక మండలంలో ఐదు వందల ఎకరాల్లో సాగైన మినుము, ఈఏడాది సుమారు వెయ్యి ఎకరాలకు పెరిగింది. లంక పొగాకు కూడా 300 ఎకరాల్లో సాగు చేశారు. అపరాల పంట నాలుగు వందల ఎకరాలకు పెరిగింది. కొందరు మిర్చి రైతులు కూరగాయలు పండిస్తున్నారు. జామాయిల్ సాగు ఈసారి సుమారు 900 ఎకరాల వరకు పెరిగింది. ప్రయివేట్ బ్రాండ్ మొక్క జొన్న సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. అయితే ఈ ఏడాది అంతంత మాత్రంగా మిర్చి పంట సాగు చేసిన రైతులు మిర్చిపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటివరకు బాగానే ఉందని చెప్తున్నారు.

## ఆక్రమణలు తొలగించాలి: కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో డ్రెయిన్లు, రహదారులు, అంతర్గత రహదారులపై ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం మండలంలోని హుక్కుంపేట పరిధిలో బాలాజీపేట ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆవ డ్రెయిన్ పరిధిలోని 6.39ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్టు గుర్తించామన్నారు. ప్రతి సారీ భారీ వర్షాలు, వరదలు సమయంలో రాజమహేంద్రవరం నగరం, చట్టుపక్కల గ్రామాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. ముంపు సమస్య నివారణ చర్యల్లో భాగంగా ఆక్రమణలను తొలగిచడం, డ్రెయిన్స్ క్రమబద్ధీకరణ, సిల్ట్ తొలగింపు తదితర పనులను ఇప్పటికే చేపట్టామన్నారు. గతంలో ఈ ప్రాంతంలో పర్యటించి పలువురికి నోటీసులు ఇచ్చామని, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన కట్టడాలను తొలగిస్తామన్నారు. ఆవ చానల్‌కు చెందిన డ్రెయిన్ ఆక్రమణల విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో మరోదఫా పర్యటించి ఆక్రమణలు నిర్ధారణ చేయాలన్నారు. టింబర్ డిపో, సిద్ధార్థ స్కూల్ ప్రాంతం, బాలాజీపేట ప్రాంతాల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, తహశీల్దార్ కుమార్, ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి ఎం.నాగలత ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

## నా భార్య భవానీపై ట్రోల్ చేసిన వారిని వదలం

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే, తన సతీమణి ఆదిరెడ్డి భవానీని అవమానించేలా పోస్టులు పెట్టిన వైసీపీ పేటీఎం బ్యాచ్‌లపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో మద్యంపై జరిగిన దారుణాలపై తన భార్య ఎమ్మెల్యే భవానీ అసెంబ్లీలో నిలదీస్తే దానికి సమాధానం చెప్పలేని గత ప్రభుత్వం పేటీఎం బ్యాచ్‌లతో దారుణంగా ట్రోల్ చేస్తే అప్పటి స్పీకర్ తమ్మినేని సీతారాంకి చెప్పినా పట్టించుకోలేదన్నారు. అప్పట్లో తన భార్య, తనపైన సోషల్ మీడియాలో అవమానించిన వారిపై ఇప్పుడు ఖచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర శెట్టిబలిజ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కాశి నవీన్‌కుమార్, వర్రే శ్రీనివాస్, మజ్జి రాంబాబు, నక్కా చిట్టిబాబు, బుడ్డిగ రాధ, ద్వారా పార్వతిసుందరి, యిన్నమూరి రాంబాబు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ఆరోగ్య స్క్రీనింగ్



హుకుంపేటలో పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

సీతానగరం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్‌సీడీ సీడీ-03 ఇంటింటికి ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమాన్ని సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్లు ఏవీకే చైతన్య, డి.ఎస్‌రాజు, ఏసురాణిల ఆధ్వర్యంలో గురువారం స్థానిక దేవాంగుల వీధి వద్ద డాక్టర్ ఎస్.రాజు స్క్రీనింగ్ పరీక్షలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్ రాజు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి రోజు ప్రతి గ్రామంలో రోజుకు 5 ఇళ్ల చొప్పున సందర్శించి ఇంటిలో 18 సం.లు నిండిన ప్రతి వారికి కేన్సర్ పరీక్షలతోపాటు షుగర్, బీపీ, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షలు చేస్తారని, బరువు తూస్తారని చెప్పారు. ఆరోగ్య సమస్యలుంటే తగిన వైద్య సేవలందించేందుకు ఏర్పాటు చేస్తారన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ఫ్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీ హెచ్ఈవో వై.సుబ్బారాయుడు, పీహెచ్ఎన్ ఆదిలక్ష్మి, సూపర్వైజర్లు జి.దైవ కృప, కె.సుధాకర్, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

**రాజమహేంద్రవరం రూరల్:** మండలంలోని హుకుంపేటలో ఇంటింటా కేన్సర్ పరీక్షలు నిర్వహించారు. ధవళేశ్వరం వైద్యాధికారి సుధాకరరావు ఆదేశాల మేరకు సీహెచ్‌వో బి.ప్రమీల, ఏఎన్ఎం ఎం.గంగారత్నం వైద్యపరీక్షలు చేశారు. చైతన్యనగర్ -2లో మహిళలకు కేన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఆహారం, వ్యాయామంపై వివరించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తిచేయాలి

**కమిషనర్ కేతన్ గార్గ్**

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో అన్ని అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించి, టెండరు నిబంధనల ప్రకారం పూర్తి చేయించాలని నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కార్పొరేషన్ సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని పరిమాణాన్ని బట్టి కాలవ్యవధి నిర్ణయించామని, కానీ సదరు కాలవ్యవధి ప్రకారం పనులు పూర్తి కావడంలేదని, అందువల్ల పూర్తి బాధ్యత ఇంజినీరింగ్ అధికారులు తీసుకుని ఆయా పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. ప్రతి రోజు పనులు పర్యవేక్షణ చేయాలన్నారు. కాంట్రాక్టర్లు, సహాయ ఇంజనీర్లు, ఎమినిటీస్ సెక్రటరీలతో కలిసి వారికి కేటాయించిన పనులపై సమీక్ష నిర్వహించాలని ఎస్ఈని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎటువంటి తాసత్వం ప్రదర్శించరాదని ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ఎస్ఈ పాండురంగారావు, ఈఈ షేక్ మదర్సా ఆలీ, పి.రీటా, ఎంవీకే మాధవీ, డీఈఈ ప్రసాద్, కె.సత్యనారాయణ, విరుపాక్షరావు, లోవరాజు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఏపీ పోలీస్ కంప్లైంట్ అథారిటీ చైర్మన్ వీర్రాజును సత్కరిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

### సంస్థాగత ఎన్నికల ఏకగ్రీవంతో
## బీజేపీ బలోపేతం

**అనపర్తి పరిశీలకురాలు హారిక**

అనపర్తి నవంబరు 14 ( ఆంధ్రజ్యోతి) : బీజేపీ సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నియోజకవర్గ పరిశీలకురాలు నర్సిపల్లి హారిక అన్నారు. గురువారం అనపర్తిలోని ఎన్డీయే కార్యాలయంలో మండలాధ్యక్షుడు గంగిరెడ్డి అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌నకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు నియోజకవర్గంలో 27వేలకు పైబడి బీజేపీ సభ్యత్వ నమోదు చేశారన్నారు. రానున్న సంస్థాగత ఎన్నికల్లో బూత్ ఇన్‌చార్జులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిల నియామకం ఏకగ్రీవ దిశగా జరగాలన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు శివరామకృష్ణంరాజు, కర్రి బులిరెడ్డి, సర్పంచ్‌లు తేతల సుధాకరరెడ్డి, గొల్లు హేమతులసి, గిరిడా గంగాభవాని, మల్లిడి సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

**నల్లమిల్లిని కలిసిన వీర్రాజు**

ఏపీ పోలీస్ కంప్లైంట్ అథారిటీ చైర్మన్‌గా నియమితులైన వీర్రాజు గురువారం విజయవాడలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీర్రాజును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయం అందే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు.

## శైవసాహిత్యంలో నమకచమకాలకు ప్రాధాన్యం

**ఆచార్య శలాక రఘునాథశర్మ**

దివాన్‌చెరువు, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): శైవసాహిత్యంలోని నమకచమకాలకు చాలా ప్రాధాన్యం ఉందని మహామహోపాధ్యాయ ఆచార్య శలాక రఘునాథశర్మ అన్నారు. అందులో రుద్రచమకంతో తెలుగులో సాధారణ పాఠకులకు సైతం అర్థమయ్యేలా తాను తెలుగులో రచిస్తున్నానన్నారు. దివాన్‌చెరువులోని రాంబాబు డాక్టరు గృహ ప్రాంగణంలోని ఆలయం వద్ద డాక్టర్ కంభంపాటి రామసుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సాహిత్య సద్గోష్ఠిలో రుద్రాధ్యాయ సమావలోకనం అనే అంశంపై రఘునాథశర్మ ప్రసంగించారు. హర్షసంప్రదాయంలో వేదాలు, ఉపనిషత్తులు, స్మృతులు, ఇతిహాసాలు సమాజాన్ని తీర్చిదిద్దడానికి ఎటువంటి వికాసాన్ని, ఆలోచనలను అందించాయో తెలిపారు. మంత్ర, శ్వాసరూపంలోనూ ఉన్న సంస్కృత సాహిత్యం.. తెలుగులో అందరికీ అర్థమయ్యే విధంగా ఇంకా చాలా విషయాలు అందాలన్నారు. అలా అందితేనే మన భారతీయసాహిత్యంలో ఉండే గొప్పతనం అందరికీ అందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు రెంటాల శ్రీవెంకటేశ్వరరావు, అబ్బిరెడ్డి పేరయనాయుడు, నీలపాల శ్రీనివాసరావు, గ్రంధిరాజా, గణేష్ పాల్గొన్నారు.

### ప్రణాళికతో గ్రామాభివృద్ధి

చాగల్లు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి) గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు అవసరమని ఎం పీడీవో ఆర్.శ్రీదేవి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు.

## యువత చదవాలి.. ఎదగాలి

» ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

» జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

రాజమహేంద్రవరం కల్చరల్ నవంబర్ 14 (ఆంధ్ర జ్యోతి) : యువతరం సెల్‌ఫోన్లకు బానిసలై తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా గ్రంథాలయాలను ఉప యోగించుకుని ఎదగాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం శ్రీ కందుకూరి వీరేశలింగం మందిరం టౌన్‌హాల్‌లోని జూబ్లీ పబ్లిక్ లైబ్రరీ అండ్ రీడింగ్ రూం సమాజ్ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. టౌన్ హాల్ పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. కళాగౌతమి బీవీఎస్.మూర్తి లైబ్రరీ అభివృద్ధికి రూ.5 వేలు విరాళంగా ప్రకటించారు.అనంతరం బాలలకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంథాలయంలో డాక్టర్ యేచూరి గురుప్రసాద్ సరస్వతి దేవి విగ్రహానికి, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పుస్తకాలు చదువుతూ జనరల్ నాలెడ్జ్‌ను పెంచుకోవాలన్నారు. దానవాయిపేట మహిళా గ్రంథాలయంలో మాజీ కార్పొరేటర్ వర్రే శ్రీనివాసరావు గ్రంథాలయోత్సవాలను ప్రారంభించారు. ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎబెల్ రాజబాబు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. పాత కూరగాయల మార్కెట్ వద్ద జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆదిత్య డిగ్రీ కాలేజీలో డైరెక్టర్ గంగిరెడ్డి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీ పబ్లిక్ లైబ్రరీ కార్యదర్శి ఆకుల వీర్రాజు, యర్రా వేణుగోపాలరాయుడు, నల్లం శ్రీనివాస్, మద్దూరి శివసుబ్బారావు, పంతం కొండలరావు, రెడ్డి రాజు, అరిపిరాల నారాయణరావు, గ్రంథాలయ అధికారు జి.శ్రీదేవి, పీవీఎస్.కృష్ణారావు, పి.శ్రీనివాసరావు,వి.లక్ష్మయ్య,కెవి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

**బిక్కవోలు:** గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య స్వగ్రామమైన కొంకుదురు శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని జరిపారు. స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం లైబ్రేరియన్ ఎస్.బాల గ్రంథాలయ ప్రాముఖ్యత, ఇక్కడ లభించే పుస్తకాలు గూర్చి వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎన్‌వీవీ సత్యనారాయణ పాల్గొన్నారు. బిక్కవోలు హైస్కూల్లో హెచ్ఎం పీవీ ప్రభాకరరావు, ఇళ్లపల్లి హైస్కూల్లో హెచ్ఎం పి.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం జరిపారు.



కడియంలో గ్రంథాలయ వారోత్సవాలు



బిక్కవోలులో గ్రంథాలయ వారోత్సవాలు

**రంగంపేట:** రంగంపేట శాఖ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి రంగంపేట పంచాయతీ కార్యదర్శి వి.శ్రీరామమూర్తి విచ్చేసి సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఎస్.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తామని, ప్రతి రోజూ విద్యార్థులకు ఒక్కొక్క అంశంపై పోటీలు నిర్వహిస్తామన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసు

**కడియం:** కడియం శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ శెట్టిపల్లి శ్రీదేవినిర్మల ఆధ్వర్యంలో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి కడియం సబ్‌రిజిస్ట్రార్ లక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఎంఈవో ఏడిద నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడ్డాయని, వందేమాతరం అన్న నినాదానికి బ్రిటిష్ వారు మన భారతీయులను ఉక్కు సంకెళ్ళతో లాక్కెళ్లిన రోజులు ఈ రోజు భద్రత పరిచి నేటి సమాజానికి తెలిపే విధంగా గ్రంథాలయాల్లో అవిష్కృతమై ఉన్నాయన్నారు. కడియం హైస్కూల్ హెచ్ఎం టి.సత్యనారాయణ,రిటైర్డ్ ఎంఈవో లజపతిరాయ్, తోరాటి వసంతరావు, కవికొండల శ్రీనువాసు, చిక్కాల ఈశ్వరరావు, టి.గాయత్రీ పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సీతానగరం, నవంబరు 14: ఈ నెల 15న మిర్తిపాడు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఈఈ దాట్ల శ్రీధర్ వర్మ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మిర్తిపాడు ఉండేశ్వరపురం, ములకల్లంక, బొబ్బిల్లంకకు సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

» ఘనంగా బాలల దినోత్సవం

» మాజీ ప్రధాని నెహ్రూకు నివాళులు

» అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

రాజానగరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బాలల దినోత్సవాన్ని మండలంలోని పలు విద్యాసంస్థల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. మండలంలో కానవరంలోని గాయత్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో బాలల దినోత్సవంతోపాటు కార్తీక వన సమారాధన కార్యక్రమాలను జరుపుకున్నారు. చిన్నారులంతా ఆకర్షణీయమైన వేషధారణలతో అందరినీ అబ్బురపరిచారు. అలాగే స్థానిక దివ్య విద్యాసంస్థలు, గైట్ ఫార్మసీ కళాశాలలో జరిగిన బాలల దినోత్సవంలో గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎస్‌వీవీఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ దేవి బంగారం, దివ్య విద్యాసంస్థల చైర్మన్ బర్ల బాబూరావు, డైరెక్టర్ విజయ్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీధనరాజు, ఎన్ఎస్ఎస్ పీవో షేక్ మీరా పాల్గొన్నారు.

**దివాన్‌చెరువు:** నామవరంలోని భారతీయ విద్యాభవన్స్‌లో ప్రిన్సిపాల్ వీరేంద్రనాథ్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా గతనెల 28 నుంచి ఈ నెల 3వ తేదీ వరకూ జరిగిన విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చిన్నారులు ఆటపాటలతో అందరినీ అలరించారు. దివాన్‌చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో రిమ్‌జిమ్ రోలింగ్ టాలెంట్స్ పేరుతో కార్యక్రమం నిర్వహించారు. మూడురోజులుగా జరిగిన ఈ కార్యక్రమం ముగింపు వేడుకలకు ఎన్‌సీసీ3(ఏ) బాలికల కమాండర్ లెఫ్టినెంట్ కల్నల్ హరేందర్‌సింగ్ మానిక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో పనిచేయాలని, మొబైల్స్ వాడకం తగ్గించాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీప్రకాష్ విద్యాసంస్థల డైరెక్టర్ సీహెచ్ విజయప్రకాష్, ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్ మూర్తి, మేనేజర్ ఏఎస్ఎన్.మూర్తి, ప్రిన్సిపాల్ విమల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి తదితరలు పాల్గొన్నారు.



దివ్యాంగులకు కిరాణా సామగ్రి అందజేత

**రంగంపేట:** రంగంపేట జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారధి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో పలు పాఠశాలల్లో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బాలల దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాచరచన, వక్తృత్వం, ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు. అలాగే దొడ్డిగుంట హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన కొత్తపల్లి కీర్తన, కొత్తపల్లి శ్రీవల్లిలను, పీఈటీలను టీడీపీ నాయకుడు వెలమర్తి సుధాకర్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు దూళ్ల ధర్మరాజు, అమృత ప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ పులిమి సత్యవేణి పాల్గొన్నారు.



రంగంపేటలో బాలల దినోత్సవం

**రాజమహేంద్రవరం కల్చరల్:** లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీలోని గౌతమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌజన్య మనోవికాస్ (మానసిక దివ్యాంగుల సేవా సంస్థ)లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నేతాజీనగర్‌కు చెందిన డి.మంజు,స్నేహితులు,బంధువులు రూ.31 వేలు విలువ చేసే కిరాణా సామగ్రి దివ్యాంగులకు అందజేసి భోజనాల ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ కె.శంకరరావు, డి.మంజు, సుభాషిణి, సంధ్య, మాధవి, వెంకటలక్ష్మి, నికిత, గౌరి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కోరుకొండ:** రాఘవాపురం జడ్పీ హైస్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గాడాల ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎంఈవో 1,2లు పాల్గొన్నారు. ఎంఈవో టి.కుశలవ దొర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెహ్రూ వేషధారణలో కనువిందు చేశారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

### దామెర్ల ఆర్ట్ గ్యాలరీ నిధులు
## విడుదల చేయాలి

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలోని దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీకి కేటాయించిన రూ.కోటి నిధులను వెంటనే విడుదల చేయాలని పీసీసీ జిల్లా అధ్యక్షుడు టీకే.విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ ఎదుట ధర్నా చేశారు. టీకే మాట్లాడుతూ గత మునిసిపల్ కమిషనర్ ఆర్ట్ గ్యాలరీకి రూ.కోటి కేటాయించారని, ఆ నిధులు విడుదల చేయకపోవడంతో ఆర్ట్ గ్యాలరీ నిర్వహణ కష్టతరంగా మారిందన్నారు. తక్షణమే ఆర్ట్ గ్యాలరీని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోత శారద, వడయార్ పాల్గొన్నారు.

### ప్రపంచ మధుమేహ దినోత్సవం

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబర్ 14 (ఆంధ్ర జ్యోతి): మధుమేహాన్ని అశ్రద్ధ చేయవద్దని విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ ఎంవీఆర్ మూర్తి అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకుని గురువారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి షుగర్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్రాధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు, జిల్లా అధ్యక్షుడు బళ్లా శ్రీనివాసరావు, స్వర్ణాంధ్ర నిర్వాహకుడు గుబ్బల రాంబాబు, పి.దేవానందం, పి.చిన్ని పాల్గొన్నారు.

### ఉద్యోగుల మహాసభను
## జయప్రదం చేయండి

కడియం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులతో వచ్చే నెల 14న రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులోని జేకే గార్డెన్స్‌లో జరిగే ఉద్యోగుల మహాసభ విజయవంతం చేయడంలో భాగంగా రాజమహేంద్రవరం రూరల్ తాలుకా యూనిట్ కార్యవర్గ సభ్యులు కడియం సీహెచ్‌సీని సందర్శించారు. 56 శాఖల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం నిమిత్తం పనిచేసే సంఘం కేఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో పనిచేస్తున్న ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మాత్రమే అని జిల్లా కార్యదర్శి సీహెచ్ విల్సన్‌పాల్ అన్నారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ మాధురి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో తాలుకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, పి.మురళీకృష్ణ అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ టి.శ్రీధర్, ఎన్ నాగసాయిమౌర్య, వి.ఉమ పాల్గొన్నారు.

### నటుడు పోసానిపై
## పోలీసులకు ఫిర్యాదు

అనపర్తి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళీపై గురువారం అనపర్తి పోలీస్ స్టేషన్‌లో టీవీ 5 ప్రతినిధి ఫిర్యాదు చేశారు. టీవీ 5 అధినేత, టీటీడీ చైర్మన్ బొల్లినేని రాజగోపాలనాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా అసభ్యకరంగా మాట్లాడి ఉచ్చరించడానికి కూడా వీలులేని పదజాలం ప్రయోగించిన పోసానిపై చర్యలు చేపట్టాని కోరుతూ టీవీ 5 అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి సంగుల మణికంఠ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన తన ఫిర్యాదును స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు అందజేసినట్టు ఆయన తెలిపారు.

### వంగలపూడి ఇసుక ర్యాంపుకు
## పర్యావరణ అనుమతుల్లేవు

ఆప్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

సీతానగరం,నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని వంగలపూడి ఇసుక ర్యాంపునకు పర్యావరణ అనుమతులు లేవని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనుమతులు తీసుకునే ముందు ప్రభుత్వం వంగలపూడి ర్యాంపుల కోసం విడివిడిగా సరైన సరిహద్దులను చూపాలన్నారు. సరిహద్దులు 200 మీటర్లు కంటే తక్కువ ఉండకూడదన్నారు. ఈ సరిహద్దులకు కనీసం మార్కింగ్ లేదన్నారు. కలెక్టర్, తహశీల్దార్ అనాలోచితంగా వంగలపూడి ఇసుక మైనింగ్‌కు అనుమతి ఇచ్చారని ఆరోపించారు. ఈ ఇసుక డంపింగ్, రవాణా వల్ల రైతుల భూములు కోతకు గురవుతున్నాయని రైతులకు నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. ఈ అక్రమ మైనింగ్‌పై సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోవాలన్నారు.

### ప్రణాళికలపై నేడు శిక్షణ

గోపాలపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శుక్రవారం ఒకరోజు శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీవో డీఎస్ఎస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలికి ఈ శిక్షణ ఇస్తారు.

## అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు

**గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల శిక్షణా తరగతుల్లో ఎంపీడీవో ఝాన్సీ**

రాజానగరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల అభివృద్ధిలో అవ సరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూ పొందించుకోవాలని ఎంపీడీవో జేఏ ఝాన్సీ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరా నికి సంబంధించి గ్రామ పంచాయతీ అభి వృద్ధి ప్రణాళికలు ఆయా గ్రామ అవసరాలకు అనుగుణంగా అన్ని శాఖలు, ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో రూ పొందించుకోవాలన్నారు. అలాగే జిల్లా పరిషత్ కార్యాలయ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీరామ్‌గోపాల్ శిక్షణా కార్యక్రమా నికి విచ్చేసి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి పలు సూచ నలు, సలహాలు అందించారు. ఈ శిక్షణా తరగతులను కొత్తతుంగపాడు పంచాయతీ కార్యదర్శి కె.హనుమంతరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్డీ ఎన్‌వీవీఎస్ఎన్ లక్ష్మి, మండల పరిషత్ ఏఈ సంపత్‌కుమార్, సెర్ప్ ఏపీఎం గుమ్మడి సునీత, పీహెచ్‌సీ, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారులు, ఉపాధిహామీ ఇన్‌చార్జ్ ఏపీవో బాలరాజు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



రాజానగరం శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న మండల పరిషత్ ఏవో సుబ్రహ్మణ్యం

**బిక్కవోలు:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇద్దరు వీవోలకు ఆర్‌జీఎస్ఏ కార్యాచరణపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జీపీడీపీ, బీపీడీపీ, డీపీడీపీల తయారీపై పంచాయతీ కార్యదర్శులు జి.అశోక్‌కుమార్, అహ్మద్‌ఆలీ, డిజిటల్ అసిస్టెంట్ ఎస్.సురేష్ శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.శ్రీనివాస్, విస్తరణాధికారి ఎస్.జాన్‌మిల్టన్ పాల్గొన్నారు.

## 25 నుంచి 108 ఉద్యోగులు సమ్మె



తహశీల్దారుకు నోటీసు అందజేస్తున్న దృశ్యం

కడియం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధపడుతున్నట్టు తహశీల్దారు పోసిబాబుకు, ఎంపీడీవో కార్యాలయంలోను సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది మాట్లాడుతూ 108 వ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు, అర్జిత సెలవులకు అరవింద సంస్థ నుంచి ఉద్యోగులకు చెల్లించే ఏర్పాట్లు చేయాలని, నాలుగేళ్ల నుంచి బకాయి పెట్టిన 40శాతం ఇంక్రిమెంట్ చెల్లించాలని, 8గంటల పనివిధానాన్ని అమలు చేయాలని, ప్రభు త్వ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని, వేతనాల స్లాబ్ విధానాన్ని మార్పు చేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది వి.శ్రీమన్నారాయణ, రమేష్‌కుమార్‌బాబు, జి.రాంబాబు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

శుక్రవారం 15 నవంబరు 2024 | 5

# 'తూర్పు'న వైసీపీకి షాక్

## అనుచరులతో టీడీపీలో చేరిన రాజీవ్‌కృష్ణ

కొవ్వూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు అల్లుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త, గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారుడిగా పనిచేసిన ఎస్.రాజీవ్‌కృష్ణ గురువారం మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. రెండు రోజుల కిందట ఆయన వైసీపీకి రాజీనామా చేశారు. 2014 ఎన్నికల్లో నిడదవోలు నియోజకవర్గంలో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. రాజీవ్‌కృష్ణతో పాటు కొవ్వూరు, నిడదవోలు, చాగల్లు జడ్పీటీసీలు బొంతా వెంకటలక్ష్మి, కొయ్యా సూర్యారావు, గారపాటి విజయదుర్గా శ్రీనివాస్, ధర్మవరం ఎంపీటీసీ జొన్నకూటి రోహిణి కోమలి, దొమ్మేరు సొసైటీ మాజీ అధ్యక్షుడు గారపాటి వెంకటకృష్ణ, కాపవరం సొసైటీ మాజీ అధ్యక్షుడు ముళ్ళపూడి కాశీ విశ్వనాథ్, తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిబాబు, తాళ్ళపూడి సర్పంచ్ నక్కా చిట్టిబాబు, దాపర్తి శివప్రసాద్, మార్ని తారకరాము, వల్లూరి సత్యప్రసాద్, నీలం వీరభద్రరావు,ఉప్పులూరి రాజేంద్రకుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఇమ్మణి వీరశంకరం, బండి అశోక్, నల్లా రామకిషోర్, నామా సురేంద్ర, దొప్పలపూడి వేణుకుమార్, ఎస్.దిలీప్ కుమార్, బొల్లిన సతీష్ తదితర వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.వీరందరికి మంత్రి లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైజాగ్ ఎంపీ ఎం.భరత్, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, సీనియర్ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, కొత్తపల్లి ఆశిష్‌లాల్ పాల్గొన్నారు.



మంత్రి లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిన రాజీవ్‌కృష్ణ, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఇతర నాయకులు

## ప్రభుత్వ బడిలో చదివితే వెనుకబడతారన్నది అపోహే!

### నేనూ అక్కడే చదివా...బాలల దినోత్సవంలో జిల్లా జడ్జి సునీత





చిన్నతనం నుంచే ఒక లక్ష్యం ఉండాలి.. ఆ లక్ష్యంతో పట్టుదలగా కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది.. ఎక్కడ చదువుతున్నామన్నది ముఖ్యం కాదు.. ఎలా చదువుతున్నామన్నదే ముఖ్యం.. ప్రభుత్వ బడుల్లో చదివితే వెనుకడతారన్నది ఒక అపోహ మాత్రమే.. ఎంతో మంది ప్రభుత్వ బడుల్లో చదువుకునే ఎదిగారు.. నేనూ అంతే ప్రభుత్వ బడిలోనే చదువుకున్నా ఈ రోజు మీముందు ఈ స్థాయిలో ఉన్నా.. కష్టపడి కాదు.. ఇప్పటి నుంచే ఇష్టపడి చదవండి.. అంటూ బాలల దినోత్సవంలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్జి గంధం సునీత చిన్నారులకు పిలుపునిచ్చారు.. సెల్ ఫోన్లతో కాలక్షేపం ఎందుకు దండగ. పుస్తకాలతో కాలక్షేపం చేద్దాం జీవితం పండగ అంటూ పలువురు నినాదాలు చేశారు. ఆమె వెంట కలెక్టర్ ఇతర అధికారులు ఉన్నారు.. - వివరాలు 8లో



వైద్య పరీక్షలు చేస్తున్న డీఎంహెచ్‌వో

## ఇంటింటా వైద్య పరీక్షలకు 512 బృందాలు

### డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

దివాన్‌చెరువు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) :ఎన్‌సీడీ 3.0 కార్యక్రమంలో భాగంగా ప్రజలకు షుగర్, బీపీ, కేన్సర్లకు సంబంధించి పరీక్షలు నిర్వహణకై జిల్లాలో 512 బృందాలను ఏర్పాటు చేసినట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. రాజానగరం మండలం కొండగుంటూరులో గురువారం ఎన్‌సీడీ 3.0 కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో 393 బృందాలు గ్రామీణ ప్రాంతాల్లో, 119 బృందాలు పట్టణ ప్రాంతాల ల్లో పనిచేస్తాయన్నారు.9 నెలల పాటు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. రోజుకు ఐదు గృహాలను బృందాలు సందర్శిస్తాయన్నారు. తమపరిధిలోని ప్రతీ గృహాన్ని సందర్శించి 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికి అన్నిరకాల వ్యాధులపై అవగాహన కల్పిస్తారన్నారు. అలాగే కేన్సర్ స్క్రీనింగ్ చేస్తూ షుగర్, బీపీలను పరీక్షిస్తారన్నారు. కార్యక్రమంలో రాజానగరం పిహెచ్‌సి వైద్యాధికారి రాంబాస్కర్, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోనిక, డాక్టర్ షమ్మీ, డాక్టర్ హరి, ఎంపీహెచ్‌ఈవో బి.రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కినాడ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

రాజానగరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడిన రాజానగరం మండలం ముక్కినాడ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కవల సాయి గిరిధర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. 'మస్తర్ల మాయాజాలం' శీర్షికన ఈ నెల 3న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాల మేరకు డ్వామా పీడీ నాగమహేశ్వరరావు ఉత్తర్వుల మేరకు ఏపీడీ రాంప్రసాద్ ముక్కినాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 5,6 తేదీల్లో విచారణ చేపట్టారు. దీనిలో అధికారులను సైతం నివ్వరపరిచేలా అనేక అవినీతి అక్రమాలు వెలుగుచేశాయి. గ్రామంలో లేని వారు, అసలు ఉపాధి పనులకు రాని వారికి మస్తర్లు నమోదు చేసి గత నాలుగైదేళ్లుగా ఉపాధి నిధులు స్వాహా చేసినట్టుగా నిర్ధారణ కావడంతో నివేదికను పీడీ నాగమహేశ్వరరావుకు అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ కవల సాయి గిరిధర్‌ను సెస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో బాధ్యతగా ఉండాలి

### జేసీ చిన్న రాముడు

రాజమహేంద్రవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నోడల్ అధికారులు నిబద్ధత, బాధ్యతతో వ్యవహరించాలని జేసీ చిన్న రాముడు ఆదేశించారు. నోడల్ అధికారులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 21 ఎంసీసీ బృందాలను నియమించామన్నారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుంచి శిక్షణ తదితర సామగ్రిని సేకరించి మాస్టర్ ట్రైనీలతో ఎన్నికల అధికారులకు శిక్షణ అందించాల్సి ఉంటుందన్నారు. వ్యయ పర్యవేక్షణ విషయంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు.సమావేశంలో ఆర్డీవో రాణి సుస్మిత, ఎస్‌డీసీ ఎం.మాధురి, డీఏవో పద్మజారాణి పాల్గొన్నారు.

## కార్పొరేషన్ల సభ్యుల వీరే

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి) :రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ సభ్యులను గురువారం రాత్రి ప్రకటించింది. తూర్పుకాపు కార్పొరేషన్‌కు సంబంధించి రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మజ్జి పద్మావతిని, రాజమహేంద్రవరం నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకుడు రొంగల్ గోపి శ్రీనివాస్‌లను నియమించారు. మాదిగ కార్పొరేషన్‌కు కొవ్వూరు నియోజకవర్గం నుంచి వేమగిరి వెంకట్రావును నియమించారు. క్షత్రియ కార్పొరేషన్ కు నిడదవోలు నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకుడు చేకూరి వెంకట రామరాజు , రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకుడు మంతెన సత్యనారాయణ రాజులను నియమించారు. ప్రతి కార్పొరేషన్‌కు 15 మందిని సభ్యులుగా నియమించారు.



# కొనుగోళ్లకు ఓకే... కోతల్లేవ్!

## మందకొడిగా వరి మాసూళ్లు

- కోతల్లో తీవ్ర జాప్యం
- సగం కూడా పూర్తికాని వైనం
- కొనుగోలు కేంద్రాల ఎదురుచూపులు
- రెండు మండలాల్లో బోణీ లేదు
- 72,248 హెక్టార్లలో సాగు
- 15,348 హెక్టార్లలో మాసూళ్లు
- 46,809.28 టన్నులే సేకరణ
- ధాన్యం విలువ రూ.107 కోట్లు
- జమ చేసింది రూ.63.09 కోట్లు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఖరీఫ్ కోతల్లో జాప్యం కారణంగా ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. గతేడాది కంటే కనీసం వారం రోజులు వెనకబడినట్టు అధికారులు చెబుతున్నారు.డిసెంబర్ 15వ తేదీ వరకూ కోతలు జరిగే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ధాన్యం దిగుబడి తగ్గి ఎకరానికి 33 నుంచి 38 బస్తాల వరకూ దిగుబడి వస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.ఈ సారి ధాన్యం కొనుగోళ్లకు కూటమి ప్రభుత్వం పడగ్బందీ ఏర్పాట్లు చేసింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ సారి రైతులకు డబ్బు వెంటనే ఖాతాల్లో జమ చేస్తున్నా రు.

### 72,248 హెక్టార్లలో సాగు..

జిల్లావ్యాప్తంగా 72,248 హెక్టార్లలో వరి సాగు చేశారు. దాని దిగుబడి లక్ష్యం 5లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించారు. అందులో సుమారు 2.3 లక్షల టన్నుల వరకూ పౌర సరఫరాల సంస్థ కొనుగోలు చేస్తుంది. అయితే ఇప్పటి వరకూ కేవలం 15,384 హెక్టార్లలో మాత్రమే మాసూళ్లు జరిగింది.1,01,942 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. అందులో కస్టమ్స్ మిల్లింగ్‌కు పౌర సరఫరాల శాఖ రైతు సేవా కేంద్రాల ద్వారా 46.809.28 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసింది.వాటి విలువ రూ.107 కోట్లు.ఇప్పటికే రైతు ఖాతాల్లో రూ.63.09 కోట్లు జమ చేశారు. ఇప్పటి వరకూ 56,369.936 మెట్రిక్ టన్నులకు సంబంధించి మొత్తం 8785 కూపన్లు జారీ చేశారు. జిల్లాలో 18 మండలాలు ఉండగా 16 మండలాల్లో ధాన్యం కొనుగోలు మొదలైంది. 221 రైతు సేవా కేంద్రాలు ఉండగా 151 కేంద్రాలలో కొనుగోళ్లు సాగుతున్నాయి.ఇప్పటి వరకూ మొత్తం 5922 మంది రైతుల నుంచి 46,809.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. దాని విలువ రూ.107.67 కోట్లు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు (పీపీసీ) స్థాయిలో రూ. 2.11 కోట్లు చెల్లించడానికి రూ. 2.85 కోట్లు ఉండగా, రూ.77 లక్షల చెల్లింపులను వివిధ కారణాల వల్ల తిరస్కరించారు.

### అన్నదాతకు ఇబ్బంది లేకుండా..

కూటమి ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లకు పగడ్బంధీ ఏర్పాట్లు చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో ధాన్యం కొనేవారు లేక, కొనుగోలు చేసిన ధాన్యానికి ఎప్పుడు డబ్బు పడుతుందో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వంలో మాత్రం ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ మేరకు 221 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్కడకు శాంపిల్ తీసుకుని వెళితే, ధాన్యానికి సరిపడా సంచులు ఇస్తారు. అవి తీసుకుని ధాన్యం బస్తాల్లోకి ఎక్కించుకుంటే, వాహనాలు నేరుగా వచ్చి ధాన్యాన్ని రైతుకు నచ్చిన మిల్లుకు తీసుకుని వెళతాయి. రవాణా చార్జీలు కూడా రైతు బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం వేస్తుంది. ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నారు. ధాన్యం రవాణాకు 1900 వాహనాలకు జీపీఎస్ పెట్టి అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం 1400 వాహనాలు ధాన్యం రవాణా చేస్తున్నాయి. సుమారు 46 లక్షల సంచులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు.

### కోతలు.. కొనుగోళ్ల ఇలా..

| గ్రామం | కోతలు(హెక్టార్లు) | కొనుగోళ్లు(టన్నులు) |
|---|---|---|
| నిడదవోలు | 1725 | 10,289.28 |
| కొవ్వూరు | 1917 | 7,375.56 |
| చాగల్లు | 918 | 6,755.28 |
| తాళ్ళపూడి | 520 | 3,514.52 |
| రాజానగరం | 1359 | 3,461.16 |
| దేవరపల్లి | 410 | 3,443.76 |
| నల్లజర్ల | 30 | 2,690.80 |
| ఉండ్రాజవరం | 330 | 2,469.36 |
| కడియం | 390 | 2,248.44 |
| అనపర్తి | 2200 | 1,703.90 |
| పెరవలి | 360 | 1,098.76 |
| బిక్కవోలు | 2805 | 781.84 |
| గోపాలపురం | 191 | 429.76 |
| రాజమండ్రిరూరల్ | 384 | 376 |
| గోకవరం | 30 | 132.8 |
| రంగంపేట | 380 | 38.28 |
| కోరుకొండ | 550 | 0 |
| సీతానగరం | 250 | 0 |

### పచ్చిధాన్యానికి ధర తక్కువ

ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం క్వింటా కామన్ రకం ధాన్యం ధర రూ. 2300 కాగా 75 కేజీల బస్తా రూ.1725 వరకూ కొనుగోలు చేయా లి. ఆరిన ధాన్యానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రా ల్లో బాగానే వస్తుంది. పచ్చిగా ఉంటే 75 కేజీల బస్తా ధాన్యాన్ని రూ.1400 నుంచి రూ.1650 వరకూ మాత్రమే కొనుగోలు చేస్తున్నట్టు చెబుతు న్నారు.దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.



కొవ్వూరు తహశీల్దార్‌కి సమ్మె నోటీస్ అందజేస్తున్న 108 సిబ్బంది

## 25 నుంచి 108 సిబ్బంది సమ్మె

కొవ్వూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 25 నుంచి అత్యవసర సేవలు నిలిపివేస్తామని 108 సిబ్బంది ప్రభుత్వానికి ముందస్తు సమ్మె నోటీసులు అందజేశారు. 108 అంబులెన్స్‌లను ప్రభుత్వమే నిర్వహించాలి.. జీవో ఎం.ఎస్ నెంబరు 49ని పునరుద్ధరించాలి, ప్రతి నెల 5వ తేదీలోగా జీతాలు అందించాలి, 108లో రోజుకు 12 గంటల చొప్పున రెండు షిఫ్టులలో పనిచేయిస్తూ ఒత్తిడికి గురిచేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో మాదిరిగా రోజుకు 3 షిఫ్టులు 8 గంటల చొప్పున పని విధానాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్లు చేశారు.ఈ మేరకు కొవ్వూరు మండల కమిటీ సభ్యులు గురువారం కొవ్వూరు తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, ఎంపీడీవో కె.సుశీలకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి గోపాలకృష్ణ, చాపల పోసిబాబు, తిగిరిపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సాకారంలో సొసైటీలు కీలకం

చదివేకొద్దీ పెరిగేది విజ్ఞానం

8





# రుడా అక్రమాలపై.. కొరడా తీస్తారా!

## గత పాలనంతా అవినీతిమయం

- ఇష్టానుసారంగా అనుమతులు
- నిబంధనలు మీరి కట్టడాలు
- విచ్చలవిడిగా లేఅవుట్లు
- మారని అధికారుల తీరు
- కూటమి రాకతో బెంబేలు
- కొత్త చైర్మన్ బీవీఆర్‌కు సవాళ్లు

రాజమహేంద్రవరం సిటీ,నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కట్టేసుకో తర్వాత చూద్దాం..లేఅవుట్ వేస్తా వేసేసుకో..మనల్ని అడిగేవాడెవడు..గత ఐదేళ్లలో రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా)లో ఇదీ పరిస్థితి. రుడా పాలన గత ఐదేళ్లలో అనేక అవినీతి అక్రమాలతో సాగిందనే విమర్శలు అనేకం అప్పటి ప్రతిపక్షం ప్రస్తుత అధికార పక్షం నుంచి వ్యక్తమయ్యాయి. రుడా పరిధిలో ఉమ్మడి తూర్పుగోదావరి మొదలుకొని విభజిత జిల్లా వరకు కోట్లాది రూపాయల వెచ్చించి పనులు చేశారు.ఆయా పనుల్లో అవినీతి అక్రమాలు జరిగినట్టు గతంలో గొంతుచించుకున్నా వాస్తవాలు బయటకురాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక రుడా వైస్ చైర్మన్‌గా ఉన్న అధికారినీ బదిలీ చేశారు.కానీ పాతనీరంతా కార్యాలయంలోనే ఉంది.ఆ ప్రక్షాళన కాలేదు. దీంతో పాత వాసనలు పోలేదు. ఇప్పటికీ పనితీరు అప్పటిలాగే ఉందనేది పలువురి మాట.

### జిల్లాలో అక్రమ కట్టడాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మొదలు కొని నూతన జిల్లా నిడదవోలు వరకు రూడా పరిధిలో అనేక అక్రమ కట్టడాలు, అనధికార లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా గత పాలకులు ఉండడంతో పరిస్థితి దారుణంగా మారిపోయింది. జిల్లాలో రాజానగరం పరిధిలో కోరుకొండ, గాడాల, బూరుగుపూడి, పాలచర్ల, రాజానగరం, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాల పరిధిలో కొంతమూరు, కోలమూరు, కాతేరు, వెంకటనగరం,హుక్కుంపేట,బొమ్మూరు-కేశవరం రోడ్డు తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున అనధికార లేఅవుట్లు పుట్టుకొచ్చాయి. కొన్ని క్వారీలు,అప్రూవల్‌కు సాధ్యం కాని అడ్డంకులు ఉన్నవాటికి సైతం కళ్ళు మూసుకుని అప్రూవల్ చేసేశారు.దీని వెనుక కోట్లాది రూపాయలు చేతులు మారాయనే ఆరోపణలున్నాయి.అప్పటి అధికారులు, పాలకులు కుమ్మక్కై పంచుకున్నారనే ప్రసారం పెద్దఎత్తున సాగింది.ఈ లెక్కలు ఎలా తేలుస్తారో చూడాలి.

### రుడా సీటుకు ఎదురుచూపులు..

కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక అందరి దృష్టి రుడాపైనే పడింది. కొంత మంది అధికారులు రుడాకు వెళ్లడానికి పెద్దఎత్తున పైరవీలు కూడా చేశారు. కానీ ఫలించక వెనుదిరిగారు. కట్టడాలు,లేఅవుట్లు విషయంలో రుడా అప్రూవల్ కీలకం కావడం వల్ల ప్రస్తుతం రుడా సీట్‌కు చాలా ప్రాధాన్యత ఉంది. ఇదిలా ఉండగా ఇప్పటికీ పైరవీలు సాగుతూనే ఉన్నాయి.

### నూతన చైర్మన్ బీవీఆర్‌కు సవాళ్లు

అవినీతి అక్రమాలతో నిండి ఉన్న రుడాను గాడిన పెట్టడంలో నూతన చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి కొన్ని సవాళ్ళను ఎదుర్కోవాల్సి ఉంది. అక్రమ కట్టడాలు, అప్రూవల్స్ మాటున జరిగిన అక్రమాలు, అనుమతులకు మించి జరిగిన నిర్మాణాల అంశాలు ఉన్నాయివాటి విషయమై ఎలా స్పందిస్తారో, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నవారిపై ఆయన వైఖరి ఎలావుంటుందనే దానిపై ఉత్కంఠం ఉంది. రుడాకు సంబంధించి కొంత డేటాపై చైర్మన్ అవగాహన తెచ్చుకుని రుడాలో గతంలో జరిగిన పనులకు చేసిన ఖర్చులపై ఆరా తీస్తే బండారం బయట పడుతుంది. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక రుడా నుంచి చేపట్టిన అభివృద్ధి పనులపై, ఇప్పటికే అక్రమంగా నిర్మాణాలు చేసిన వారిపైన చర్యలు ఎలా ఉంటాయో వేచిచూడాలి.



### చంద్రబాబును కలిసిన బీవీఆర్

రాజమహేంద్రవరం అర్బన్ డవలప్‌మెంట్ ఆథారీ (రుడా) చైర్మన్‌గా నియమితులైన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి , రాజానగరం నియోజకవర్గ టిడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్యమంత్రిచంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అమవరాతి అసెంబ్లీకి వెళ్లిన బీవీఆర్ చౌదరి సీఎం చంద్రబాబుకు మొక్కను అందించి ధన్యవాదాలు తెలిపారు.



పెండ్యాల ఇసుక ర్యాంపు వద్ద కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

## ఇసుక రవాణాలో నిబంధనలు మీరవద్దు

### కలెక్టర్ ప్రశాంతి

నిడదవోలు/రాజమహేంద్రవరంసిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. నిడదవోలు మండలం పెండ్యాల, పందలపర్రు ఇసుక ర్యాంపులను గురువారం సాయంత్రం అకస్మికంగా సందర్శించారు. ఇసుక ర్యాంపులో ఇసుక త్రవ్వకాలు స్టాక్ యార్డ్‌లో ఇసుక నిల్వలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజమహేంద్రవరం ఆర్‌డీవో కృష్ణనాయక్ గురువారం గాయత్రి ఇసుక ర్యాంప్‌ను తనిఖీ చేశారు. ఇసుక బుకింగ్, ఆఫ్‌లైన్ కౌంటర్‌ను పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న ఆర్‌కే సిబ్బందితో మాట్లాడారు.ఇసుక స్టాక్ తక్కువ పెట్టడంపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు వినియోగదారుడి ఇంటికి చేరవసూలు చేస్తున్న ధరలకు చాలా వ్యత్యాసాలు ఉంటున్నాయని ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారని ఆర్‌డీవో అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తనిఖీలు చేస్తున్నా గాయత్రి, కోటిలింగాల ఇసుక రీచ్‌లలో ఎటువంటి మార్పులేదు. ఇసుకను బ్లా క్‌లో విక్రయాలు చేస్తున్నారు. కలెక్టర్ వెంట కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, తహశీల్దార్ నాగరాజు నాయక్, రెవెన్యూ అధికారులు సిబ్బంది ఉన్నారు.



## ఆర్‌డీవో పెద్ద మనసు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం ఆర్‌డీవో కృష్ణనాయక్ పెద్ద మనసు చాటుకున్నారు. ఆర్‌డీవోను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వస్తున్న వారు బొకేలు తీసుకురావడం గమనించిన ఆయన తనను కలవడానికి వచ్చే వారు బొకేలు తీసుకుని రావొద్దని నోట్ బుక్స్ తీసుకుని రావాలని పిలుపుఇచ్చారు. దీంతో ఆయన్ను కలవడానికి వచ్చిన వారు కొన్ని నోట్ బుక్స్‌ను తీసుకొస్తున్నారు. ఇలా వచ్చిన బుక్స్‌కు తాను మరికొన్ని నోటు బుక్స్ కొనుగోలు చేసి ఆర్‌డీవో కృష్ణనాయక్ గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం గౌతమి జీవకారుణ్య సంఘం హాస్టల్ విద్యార్థులకు అందించారు.

## ఘనంగా ఎమ్మెల్యే మద్దిపాటి పుట్టినరోజు


ఎమ్మెల్యే మద్దిపాటికి శుభాకాంక్షలు తెలుపుతున్న వీరాంజనేయులు

నల్లజర్ల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పుట్టినరోజు వేడుకలు గురువారం నల్లజర్లలోని స్టార్ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. నియోజకవర్గ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే మద్దిపాటికి శుభాకాంక్షలు తెలియజేశారు. దూబచర్లకు చెందిన సింహా టీమ్ ట్రాక్టర్‌పై 150 కిలోల కేక్ తీసుకుని వచ్చి ఎమ్మెల్యేతో కట్ చేయించారు. అలాగే ప్రకాశరావుపాలెం ఉప సర్పంచ్ యద్దనపూడి బ్రహ్మరాజు అధినేతకు విధేయుడు అనే పాటను విడుదల చేయగా పోతవరం మాజీ సర్పంచ్ పసుమర్తి రతీష్ సీడీపీ(కమన్ డీపీ) విడుదల చేశారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏలూరు జిల్లా కన్వీనర్ గన్ని వీరాంజనేయులు, తాడేపల్లిగూడెం టీడీపీ ఇన్‌చార్జీ వలవల బాబ్జీ, విక్రమాదిత్య, జనసేన కన్వీనర్ దొడ్డిగర్ల సువర్ణరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ,ఏలేటి సత్యనారాయణ, రావూరి వెంకటరమణ, యలమాటి శ్రీనివాస్, చెల్లు పెద్దరామన్న, జమ్ముల సతీష్ మిత్ర బృందం, కూచిపూడి భాస్కరావు, బేతిన సత్యనారాయణ, అనిల్ ఉన్నారు.

**దేవరపల్లి:** నల్లజర్లలో జరిగిన ఎమ్మెల్యే మద్దిపాటి జన్మదిన వేడుకల్లో దేవరపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు ఆండ్రూ అనీల్, గన్నమని హరికృష్ణ, ముళ్లపూడి దొరాజీ, పెనుమత్స సుబ్బరాజు, సుంకర దుర్గారావు, పరిమి శ్రీరామకృష్ణ, ఉప్పులూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


మద్దిపాటికి శుభాకాంక్షలు తెలుపుతున్న దేవరపల్లి నాయకులు

## వికసిత్ భారత్ సాకారంలో సొసైటీలు కీలకం

- జిల్లా సహకార అధికారి శ్రీరాముల నాయుడు
- సహకార వారోత్సవాలు


సహకార పతాకాన్ని ఎగరవేస్తున్న శ్రీరాములు

కొవ్వూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్ దృక్పథాన్ని సాకారం చేయడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా సహకార అధికారి ఆర్.శ్రీరాములనాయుడు అన్నారు. 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను కొవ్వూరు మండలం పశివేదల వ్యవసాయ సొసైటీలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రాంగణంలో పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్రపై సొసైటీ సిబ్బందితో చర్చ నిర్వహించారు. శ్రీరాములు మాట్లాడుతూ డివిజనల్‌లోని 58 సొసైటీల్లో ఈ నెల 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలను నిర్వహించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కొవ్వూరు అర్బన్‌బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, రిటైర్డ్ విభాగ సహకార అధికారి ఉమా మహేశ్వరరావు, డివిజనల్ సహకార అధికారి వి.కృష్ణకాంత్, ఎస్‌డీఎల్‌సీవో కె.సుబ్బారావు, సొసైటీ కార్యదర్శులు కరుటూరి శ్రీనివాసరావు, చావా ప్రసాద్, కరిబండి ప్రసాద్, డివిజన్ పరిధిలోని 58 సొసైటీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేనూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నా..

**బాలల దినోత్సవంలో పీడీజే సునీత**



రాజమహేంద్రవరం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకున్నానని, ప్రభుత్వ బడుల్లో చదువుకుంటే మంచి అవకాశాలు రావనేది ఒక అపోహ మాత్రమేనని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి బాలల దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉన్నత లక్ష్యాలను సాధించడం తెలుగు, ఇంగ్లీషు మీడియం అనే విధానాలపై ఆధారపడి ఉండదని, లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలే విజయానికి చేరువ చేస్తుందన్నారు. విద్యతోపాటు క్రీడలకు తగిన ప్రాధాన్యమిస్తే అపజయాలను తట్టుకొని విజయాల వైపు దూసుకుపోయే మానసిక ధైర్యం వస్తుందన్నారు. పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహన ఉండాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించడం సాధ్యపడుతుందని అన్నారు.

## చదివే కొద్దీ పెరిగేది విజ్ఞానం

- కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్
- ఘనంగా ప్రారంభమైన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

కొవ్వూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్య, విజ్ఞానం ఎవ్వరూ దొంగిలించలేరని, మనం చదివేకొద్ది విద్యా, విజ్ఞానం పెరుగుతూ ఉంటుందని కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ అన్నారు. గురువారం కొవ్వూరు ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకట నరసయ్య చిత్రపటాలకు, మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్ ముందుగా బాలలకు బాలల దినోత్సవం శుభాకాంక్షలను తెలియజేశారు. ఏడీఏ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యాన భాండాగారాలైన గ్రంథాలయాలను విద్యార్థులు ప్రతిరోజు సందర్శించి పుస్తక పఠనం చేయాలన్నారు. సంస్కృత పాఠశాల హెచ్ఎం గోవర్ధనం శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రజలందరికి ఉపయోగపడే దేవాలయాలన్నారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సుమారు 100 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ జీవీవీఎస్ త్రినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.


తాళ్లపూడిలో మాట్లాడుతున్న తహశీల్దార్ రవీంద్రనాథ్

**గోపాలపురం:** స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో సరస్వతిదేవికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు వెజ్జు సత్యనారాయణ, ఈలి శరత్‌బాబు, రమేష్, షేక్ సికిందర్ పాల్గొన్నారు.


పెరవలి: తీపర్రులో గ్రంథాలయ వారోత్సవాలు

**తాళ్లపూడి:** స్థానిక శాఖా గ్రంథాయంలో జరిగిన కార్యక్రమానికి తహశీల్దార్ రవీంద్రనాథ్, రైస్‌మిల్లర్ల సంఘ అధ్యక్షుడు సింహాద్రి జనార్దన్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి వారోత్సవాలను ప్రారంభించారు. వీరికి లైబ్రేరియన్ నరేష్, రీడర్స్ ఫోరం అధ్యక్షుడు సీహెచ్ ఆంజనేయులు స్వాగతం పలికారు. రీడర్స్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని మరికొంత అభివృద్ధి చేయాలని తెలుపగా వెంటనే స్పందించిన జనార్దన్ మహిళా చదువరులకు అవసరమైన మరుగుదొడ్డి నిర్మాణానికి హామీనిచ్చారు. కార్యక్రమంలో ఏఎస్‌వో జోడాల వెంకట్, విశ్రాంత ఉపాధ్యాయులు ధనుంజయ్, గుండుబోగుల ఆదినారాయణ పాల్గొన్నారు.

**నల్లజర్ల:** నల్లజర్ల శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ గుదె సుశీల ప్రారంభించారు. ఎంఈవో సత్యనారాయణ, ఇన్‌చార్జి ఎంపీడీవో సింహాద్రిరావు, లైబ్రేరియన్ రమణ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.


ఉండ్రాజవరంలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

**పెరవలి:** తీపర్రు, ముక్కామల శాఖా గ్రంథాలయాల వద్ద అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కంటిపూడి సూర్యనారాయణ, కడియాల సాయిరామారావు జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో గ్రంథాలయాధికారులు విజయలక్ష్మి, ఎం.వెంకటేశ్వర్లు, ప్రముఖులు భోగవల్లి చంటిబాబు, కరుటూరి శ్రీనివాసరావు, నందమూరి నారాయణరావు కంపెళ్ల పట్టాభి రామం, కరుటూరి విశ్వనాథం, ముళ్ళపూడి విజయసాయి పాల్గొన్నారు. పెరవలిలో జరిగిన కార్యక్రమానికి ఎంఈవో బొబ్బిలి బాల సుబ్రహ్మణ్యం స్వరూప్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రముఖులు ఏడిద సత్యనారాయణ, దాసరి రామకృష్ణ, గంగోలు జోషఫ్, సర్వేశ్వరరావు, లైబ్రేరియన్ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


కొవ్వూరులో మాట్లాడుతున్న కమిషనర్ నాగేంద్ర

**చాగల్లు:** చాగల్లు శాఖా గ్రంథాలయంలో ఎంఈవో యు.గురునాథం వారోత్సవాలను ప్రారంభించి మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. పుస్తక పఠనంతో విద్య, విజ్ఞానంతో పాటుగా వ్యక్తిత్వ వికాశం కలుగుతుందన్నారు. లైబ్రేరియన్ గద్దె శ్రీనివాసరావు, ఎంఈవో-2 సుభాకర్, రిటైర్డ్ ఎంఈవో కె.నానగేశ్వరరావు పాల్గొన్నారు. చంద్రవరం శాఖా గ్రంథాలయంలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్.రమాంబ వారోత్సవాలను ప్రారంభించారు. గ్రంథాలయాధికారి కె.సుమన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం:** ఉండ్రాజవరం శాఖా గ్రంథాలయంలో ఈవోపీఆర్డీ కె.ఆంజనేయశర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వారోత్సవాలను ప్రారంభించారు. గాంధీ, నెహ్రూ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు కె.మాణిక్యాలరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. పలువురు వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యుడు ఆకెళ్ల శ్రీనివాస్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గొడవర్తి సత్యనారాయణ, లైబ్రేరియ్ జి.కృష్ణారావు పాల్గొన్నారు.

## ప్రణాళికతో గ్రామాభివృద్ధి

చాగల్లు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి) గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు అవసరమని ఎంపీడీవో ఆర్.శ్రీదేవి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు.

## మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వేమగిరి వెంకట్రావు



కొవ్వూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్‌గా కొవ్వూరుకు చెందిన వేమగిరి వెంకట్రావు నియమితులయ్యారు. వెంకట్రావు కొవ్వూరు ఎస్సీఎల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో కొవ్వూరు ఎమ్మెల్యే టిక్కెను ఆశించారు. రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఆంధ్రా సుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్చిబాబు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంటమణి రామకృష్ణారావు, అర్బన్‌బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

- కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సాయికృష్ణ
- ఘనంగా బాలల దినోత్సవం


కొవ్వూరులో మాట్లాడుతున్న సివిల్ జడ్జి సాయికృష్ణ

కొవ్వూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదువుకోవడం వల్ల జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చునని కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ అన్నారు. బాలల దినోత్సవాన్ని పలు పాఠశాలల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో జడ్జి జి.సాయికృష్ణ మాట్లాడుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పాటుచేసుకుని, దానిని సాధించుకోవడానికి పట్టుదలతో ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వై.ప్రకాష్, వీఆర్‌వీ ప్రకాష్, హరీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నల్లజర్ల:** స్థానిక సెయింట్ జోషఫ్ స్కూల్లో చిన్నారులతో మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జి సీఐ బీఎస్ నాయక్ విచ్చేసి మాట్లాడుతూ చిన్నారులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించి ప్రతి ఇంటిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతలను తెలియజేయాలన్నారు. చిన్నారులకు కరస్పాండెంట్ మెణ్ణీ జానకీదేవి బహుమతులు అందించారు.

**దేవరపల్లి:** స్థానిక భాష్యం, చైతన్య స్కూల్లో వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో అప్పారావు మాట్లాడుతూ నేటిబాలలే రేపటి భారత పౌరులని అన్నారు. విద్యార్థులు ఉనత్న లక్ష్యం ఏర్పరుచుకుని వాటి కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పేరయ్యనాయుడు, కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పెరవలి:** అజ్జరం నెంబర్-1 పాఠశాలలో విద్యార్థులతో బంగారు బాల్యం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎంఆర్‌వీఎస్ఎన్ రెడ్డి, ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథం, ప్రసాద్, విద్యా కమిటీ చైర్‌పర్సన్ షైలా భవాని, అశ్విని పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం:** మండలంలోని పలు పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వివిధ పోటీలు జరిపారు. వేలివెన్ను హైస్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తాడిపర్రు హైస్కూల్లో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయుడు టి.గణేష్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా సతీష్‌కుమార్



కొవ్వూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన చింతపల్లి సతీష్‌కుమార్ నియమితులయ్యారు. సతీష్‌కుమార్ కొవ్వూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఉండ్రాజవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చివటం గ్రామంలో ఇటీవల మరణించిన చిలుకూరి సుబ్బారావు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, టీడీపీ మండలాధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ గురువారం పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అలాగే వెలగదుర్రులో ఇటీవల బాణసంచా కాల్పులో గాయపడి మరణించిన యాతం వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులను వారిద్దరూ పరామర్శించారు.

### చదువుతో వ్యక్తిత్వ వికాసం

చాగల్లు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): చదువుతో బాలబాలికల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ల హరిబాబు అన్నారు. బాలల దినోత్స వేడుకల్లో భాగంగా స్థానిక ఎస్‌వీఆర్‌కే స్కూల్‌ల్లో విద్యార్థులకు వివిధ అంశాల్లో క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కరుటూరి సతీష్, ఆళ్ళ శివకుమార్, కె.శ్రీహరి పాల్గొన్నారు.


తాళ్లపూడిలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న 108 సిబ్బంది


గోపాలపురంలో తహశీల్దార్ విద్యాపతికి సమ్మె నోటీసు ఇస్తున్న 108 సిబ్బంది

## నిరవధిక సమ్మెకు 108 సిబ్బంది సమాయత్తం

తాళ్లపూడి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 108 ఉద్యోగులు ఈ నెల 25 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్టు పేర్కొంటూ తాళ్లపూడి తహశీల్దార్ రవీంద్రనాథ్‌కు, ఎంపీడీవో వెంకటరమణకు సమ్మె నోటీసులు అందించారు. వారు మాట్లాడుతూ 108 వ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా 108 నిర్వహణ సంస్థలు మారుతున్నాయని ఆరోపించారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని వారన్నారు. వీటిపై ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు అందించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో నిరవధిక సమ్మెకు వెళ్లడానికి ప్రభుత్వాలే కారణమని వారు తెలిపారు. కార్యక్రమంలో 108 సిబ్బంది తాళ్లపూడి లోకేషన్ పైలెట్ నానాజీ, భీమరాజులు, ఈఎంటీలు జగపతి కుమార్, నందిరాజులు పాల్గొన్నారు.

**గోపాలపురం:** న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ 25న నిరవధిక సమ్మెకు సిద్ధపడుతున్నామని పేర్కొంటూ తహశీల్దార్ విద్యాపతికి, ఇన్‌చార్జ్ ఎంపీడీవో బీఎస్ఎస్ శ్రీనివాస్‌కు 108 సిబ్బంది గురువారం సమ్మె నోటీసు అందించారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ సమ్మెకు సిద్ధపడుతున్నట్లు 108 సిబ్బంది తెలిపారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వారికి అందజేశామన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిడదవోలు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలో నేటి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. పట్టణ పరిధిలోని మార్కెట్ ఏరియా, చర్చిపేట, బస్టాండ్, తహశీల్దార్ కార్యాలయం పరిసరాలు, రైల్వేస్టేషన్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

**పెరవలిలో:** పెరవలి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో మల్లేశ్వరం ఫీడర్ మరమ్మతుల నిమిత్తం నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ అప్పారావు తెలిపారు. దీని వల్ల ముక్కామల, మల్లేశ్వరం, అన్నవరప్పాడు, పి.వేమవరం, గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వ్యవసాయ విద్యుత్ ఉదయం 4 నుంచి 8 గంటల వరకు మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు ఇస్తామని అందరూ సహకరించాలని పేర్కొన్నారు. కానూరు విద్యుత్ కేంద్ర పరిధిలో ఉసులుమర్రు ఫీడర్ మరమ్మతుల నిమిత్తం కానూరు అగ్రహారం, కానూరు గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ విద్యుత్‌ను ఉదయం 4 నుంచి 8 గంటల వరకు మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు ఇవ్వనున్నట్టు తెలిపారు. వినియోగదారులు విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## ఇంటింటా వైద్య పరీక్షలు


నిడదవోలులో ఓ ఇంటి వద్ద పరీక్షలు చేస్తున్న వైద్యులు

నిడదవోలు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): షుగర్ వ్యాధిగ్రస్తులు ఆహార నియమాలు పాటిస్తూ వ్యాయామం చేయడం ద్వారా షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చని డాక్టర్ తేజశ్రీ అన్నారు. గురువారం పట్టణంలోని నెహ్రూ నగర్ లోని యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి ఇంటింటా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజశ్రీ బీపీ, షుగర్, హెచ్‌బీ, బీఎంఐ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**చాగల్లు:** అసంక్రమిత వ్యాధులపై ఇంటింటి సర్వే కార్యక్రమం మండలంలోని బ్రాహ్మణగూడెంలో ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి 30 ఏళ్లు పైబడిన వారందరికీ షుగర్, బీపీ, రక్తహీనత, కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని డాక్టర్ కె.నిషిత తెలిపారు. డాక్టర్ పీఆర్ఎల్ దేవి సిబ్బంది పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం:** వేలివెన్ను పీహెచ్‌సీ పరిధిలోని సచివాలయం-3లో పీహెచ్‌డీ డాక్టర్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ సలహామేరకు తగిన మందులు వాడితే షుగర్ అదుపులో ఉంటుందని చెప్పారు. షుగర్ ఉన్నవారు వ్యాయామం తప్పకుండా చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సృజన, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### 'ప్రజలపై భారాలు మోపుతున్న ప్రభుత్వాలు'

కొవ్వూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాలు మోపుతున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.సుందరబాబు అన్నారు. గురువారం కొవ్వూరు బస్టాండ్ సెంటర్‌లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచమని చెబుతూనే ట్రూఅప్ చార్జీల పేరుతో రూ. 6400 కోట్ల భారాన్ని చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ట్రూఅప్ చార్జీల భారాన్ని, స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం, నిర్మాణ రంగ కార్మికులు పాల్గొన్నారు.



తాళ్లపూడి జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో వెంకటరమణ, అధికారులు. పక్క చిత్రంలో నిడదవోలులో శిక్షణ తరగతుల సందర్భంగా అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న దృశ్యం

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు దోహదం

**పంచాయతీ కార్యదర్శులకు అధికారులకు ఒక రోజు శిక్షణ తరగతులు**

తాళ్లపూడి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాలను గుర్తించి అధికారులు, పాలకులు కలిసి తయారు చేసే ప్రణాళికలు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. గురువారం తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, వివిధ శాఖల అధికారులకు ఒకరోజు శిక్షణ జరిపారు. గ్రామాల్లో స్థానిక అవసరాలను గుర్తించి అక్టోబరు 2న జరిపిన పంచాయితీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల మేరకు రాబోవు రెండు సంవత్సరాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ వీరన్న తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**నిడదవోలు:** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై నిర్వహిస్తున్న జీపీడీపీ శిక్షణ తరగతులను పంచాయతీ అధికారులు, సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని జిల్లా శిక్షణ అధికారి ప్రసంగిరాజు అన్నారు. గురువారం నిడదవోలు మండలం సమిశ్రగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు జరిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాసరెడ్డి, రమేష్, పి.ఆంజనేయులు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై నేడు శిక్షణ

గోపాలపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళి కలపై శుక్రవారం ఒకరోజు శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీవో డీఎస్ఎస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి గానూ పంచాయతీ కార్యదర్శులు, మం డలస్థాయి అధికారులు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలికి ఈ శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. నేటి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ జరుగుతుందన్నారు. శిక్షకులుగా తనతో పాటు రత్నం, కే.వెంకట్రాజు, సతీష్‌కుమార్, డీఈఓ సోమరాజు వ్యవహరిస్తారని అన్నారు.